# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 13, జనవరి 2026 | 16 పేజీలు




## బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం

**మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త: కరీంనగర్ మార్కెట్ రోడ్డు లోని లక్ష్మీ, పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహిస్తామని రాష్ట్ర రవాణా

2వ పేజీలో...

# సదర్మాట్ బ్యారేజీ ప్రారంభానికి.. సిద్ధం



- రూ. 676 కోట్ల వ్యయంతో నిర్మాణం
- 18 వేల ఎకరాల ఆయకట్టుకు భరోసా
- 1.58 టీఎంసీల నిల్వ సామర్థ్యం
- నిర్మల్, జగిత్యాలలకు వరప్రదాయిని
- యాసంగికి సాగునీరుణిచ్చే అవకాశం
- సంక్రాంతి తర్వాత ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : జగిత్యాల, నిర్మల్ జిల్లాల సరిహద్దుల్లో గల గోదావరి నదిపై నిర్మించిన సదర్మాట్ బ్యారేజి పనులు పూర్తి కావడంతో ప్రారంభానికి సిద్ధంగా ఉంది. దీంతో సాగునీటి కొరతతో అల్లాడుతున్న వేలాది రైతులలో కొత్త అతలు చిగురించనున్నాయి. 1200 ఎకరాల విస్తీర్ణంలో రూ. 678.50 కోట్ల వ్యాయామంతో ఒక కిలోమీటర్ పొడవున నిర్మించిన ఈ బ్యారేజీకి 55 గేట్లు ఏర్పాటు చేశారు. దీని ద్వారా 18 వేల ఎకరాలకు సాగునీరు అందనుండడంతో రైతుల్లో ఆనందోత్సవాలు వెల్లి విరుస్తున్నాయి. ఇప్పటి వరకు వర్షాదారిత పంటలకే పరిమితమైన రైతులు ఇకపై రెండు పంటలు సైతం సాగు చేసేందుకు అవకాశం ఉంది. వరి, మొక్కజొన్న పంటలతో పాటు ఉద్యానవన పంటల సగుకు అహకాలు పెరుగుతాయని రైతులు చెబుతున్నారు.

2 లో..



2 లో..

# మరో 3 నెలలో నూతన ఫించన్ మంజూరుపై ప్రభుత్వం నిర్ణయం

**ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్‌బాబు**

మంథని ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో మరో మూడు నెలల్లో కొత్త పెన్షన్ దారులకు పెన్షన్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని శివకిరణ్ గార్డెన్స్ లో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించారు. చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పెద్ద ఎత్తున తమ హాయంలో ఇందిరమ్మ ఇండ్లు పేదలకు మంజూరు చేశామని అన్నారు. నేడు మరో 317 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఎల్ 2 లబ్ధిదారులుగా ఎంపికైన 298 దరఖాస్తులు, ఎల్ 3 దరఖాస్తులు పరిశీలించి మరో 300 మంది ఇండ్లు లేని నిరుపేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేసినందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎల్ 1గా ఎంపికైన ఇందిరమ్మ ఇండ్లు ప్రొసిడింగ్స్ అందుకున్న లబ్ధిదారులకు 4 విడుతలలో రూ.5 లక్షల రూపాయల ప్రభుత్వ సహాయం నేరుగా బ్యాంకు ఖాతాల ద్వారా అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కోసం ఎవరికీ రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఇండ్లలో ఎటువంటి అవినీతి ఆస్కారం లేదని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు చిన్న ఫిర్యాదు అందిన కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆర్డిఓను ఆదేశించారు.

# ఇకనుంచి ఇద్దరు తహసీల్దారులు



2వ పేజీలో...

గోదావరిఖని, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన పట్టణాల్లో పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం కీలక అడుగు వేయబోతోంది. జనాభా అధికంగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో ఇకపై అదనపు తహశీల్దార్లను (ఎంఆర్ఓలు) నియమించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. పెద్దపల్లి జిల్లా పర్యటన సందర్భంగా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం ఒకటిన్నర లక్షల నుంచి రెండు లక్షల జనాభా ఉన్న పట్టణాలు అనేకం ఉన్నాయని, ఇంత భారీ జనాభాకు ఒక్క తహశీల్దార్‌తోనే

- పట్టణాల్లో పరిపాలనకు కొత్త ఊపిరి..
- అదనపు తహశీల్దార్ల నియామకానికి ప్రభుత్వం సన్నాహాలు
- భవిష్యత్‌లో మరిన్ని సంస్కరణలకు సంకేతమా?

# స్త్రీ,శిశు సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**23 వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విప్**



2వ పేజీలో...

# సదర్మాట్ బ్యారేజీ ప్రారంభానికి సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

తలంపునే గోదావరి ఉన్న సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2016 లో గోదావరి నదిపై సధర్మాట్ బ్యారేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అప్పటి భారీ సీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు నిర్మాణ పనులుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. 2016 లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభమై కొనసాగుతూ వస్తున్న పనులు ఎట్టకేలకు కాంగ్రెస్ పాలనలో పూర్తవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంక్రాంతి పండగ తర్వాత ప్రారంభానికి సిద్ధం చేశారు. సదర్మాట్ బ్యారేజీ ద్వారా నిర్మల్ జిల్లా ఖానాపూర్, కడెం మండలాల్లోని 13 వేల ఎకరాలకు, జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలలోని ఐదువేల ఎకరాలకు మొత్తం 18 వేల ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుంది. ఈ బ్యారేజీ పరిధిలోని రైతులు ఖరీఫ్, రబ్బి పంటలతో పాటు వేసవి పంటలు సైతం సాగు చేసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ ప్రాంత రైతులకు దిగుబడి పెరగనుంది. ఈ బ్యారేజీలో 1.58 టీఎంసీల నీటి నిలువ :సదర్మాట్ బ్యారేజీలో 1.58 టీఎంసీల నీటి నిలువ ఉండేలా బ్యారేజి నిర్మాణం చేపట్టారు. పొన్కల్, మూలరాంపూర్ గ్రామాల మధ్య నిర్మించిన సదర్మాట్ బ్యారేజ్ ఒక కిలోమీటర్ పొడవున 55 గేట్లు అమర్చగా 14 కిలోమీటర్ల బ్యాక్ వాటర్ స్టోరేజ్ ఉంటుంది. దీంతో బ్యారేజీ పరివాహక ప్రాంతాలలో భూగర్భజలాలు పెరిగి బోర్లు, బావులలో నీటి లభ్యత పెరుగుతుంది. బ్రిటిష్ కాలంలో గోదావరి నదిపై నిర్మించిన సదర్మాట్ ఆనకట్ట ద్వారా ఇన్నేళ్లుగా ఇక్కడి రైతులు సాగు నీరు అందేది. ఇప్పటి వరకు రైతులు ఆ నీటి ద్వారా వానాకాలం పంట మాత్రమే సాగు చేసేవారు. గోదావరి నది రెండు పాయలుగా విడిపోయిన తర్వాత సదర్మాటు వద్ద ఒకపాయకు బ్రిటిష్ కాలంలో ఆనకట్ట కట్టి నీరు అందించారు. అయితే అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం గోదావరి రెండు పాయలుగా విడిపోకముందు పొన్కల్, మూలరాంపూర్ గ్రామాల మధ్య నీటి నిలువ ఎక్కువగా ఉంటుందనే ఉద్దేశంతో 500 కోట్లతో సదర్మాట్ బ్యారేజీ నిర్మాణం పనులు చేపట్టగా మొదట పనులు నత్తనడకన సాగిన తర్వాత ఊపందుకొని ఎట్టకేలకు ఇప్పటికీ 676.50 కోట్లతో పనులు పూర్తి అయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఈ బ్యారేజీ పరిధిలోని నిర్మల్ జిల్లా ఖానాపూర్, కడెం, జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల రైతులకు సాగునీరు రెండు పంటలకు ఇబ్బంది ఉండదని రైతులు చెబుతున్నారు. ఈ ప్రాంత రైతుల చిరకాల స్వప్నంగా ఉన్న సదర్మాట్ బ్యారేజీ నిర్మాణం పూర్తవడంతో, ప్రారంభించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు పనులు పూర్తి చేయించిన ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇక్కడి రైతులు జీవితకాలం రుణపడి ఉంటారు. అక్కడక్కడ చిన్నపాటి పనులు మినహాయించి పూర్తిగా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. కాగా సంక్రాంతి పండగ తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ సదర్మాట్ ప్రాజెక్టును ప్రారంభించడానికి అధికారులు చర్యలు చేపడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొరకు హెలిపాడ్ నిర్మాణం, ప్రారంభోత్స వానికి పైలాన్ నిర్మాణాలను చేపట్టారు.

# బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈనెల 23 నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్స వాల సన్నాహక సమావేశం జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వెంకటే శ్వర స్వామి బ్రహ్మోత్స వాలను ఈ సంవత్స రం మరింత వైభవంగా ఉత్స వాలు నిర్వహిస్తా మన్నారు. బ్రహ్మోత్స వాల సమయంలో భక్తులు ప్రశాంతంగా స్వామి వారి దర్శనం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని, పార్టీలతో సంబంధం లేకుండా ప్రజాప్రతి నిధులంతా బ్రహ్మోత్స వాల్లో పాల్గొనాలని కోరారు. గతేడాది మాదిరిగానే స్వామివారి సేవకు ముందుకు వచ్చి విరాళాలు సమర్పిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మోత్స వాల సమయంలోట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వేడుకలు నిర్వహించాల్సి న బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆలయ అధికారులతో వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బ్రహ్మోత్స వాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సు లు పొందాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలు వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలూ తీసుకుంటుందని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ స్వామివారి ఉత్స వాలకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ పరిసరాల్లో శానిటేషన్, క్లీనింగ్ సమస్యలు రాకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు దాతలు బ్రహ్మోత్స వాల నిర్వాహణకు విరాళాలను ప్రకటించారు. సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్, కరీంనగర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్రె రాజశేఖర్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఆలయ చైర్మన్లు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఏసీపి వెంకటస్వామి, ఈవో సుధాకర్ పాల్గొన్నారు.

# మరో 3 నెలలో నూతన ఫించన్ మంజూరుపై ప్రభుత్వం నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి..)

317 లబ్ధిదారులు మరో 5 నెలలో ఇండ్లు పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకోవాలని, ప్రభుత్వం ప్రతి వారం నిధులు విడుదల చేస్తుందని అన్నారు. ఇంటి నిర్మాణానికి ఎటువంటి సహాయం అవసరం ఉన్న అధికారులు, స్థానిక నాయకులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి తెలిపారు. మంథని లో ఉన్న పేదలందరికీ విడుతల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ మరో రెండు మూడు నెలలు నూతన ఫించన్ మంజూరు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి తెలిపారు. మంథని ఆర్టీసీ డిపో నుంచి పాత పేట్రోల్ బంక్ వరకు రోడ్డు విస్తరణ వరకు రూ .15 కోట్ల రూపాయలు, సెంట్రల్ లైటింగ్ కొరకు కోటి 20 లక్షల రూపాయలు, అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీ విగ్రహం వరకు రోడ్డు వెడల్పు పనులకు రూ.50 లక్షల రూపాయలు, బొక్కల వాగు ఇరువైపులా లైటింగ్ కొరకు 30 లక్షల రూపాయలు, శ్రీపాద కాలనీ నుంచి పోచమ్మ గుడి వరకు రూ.22 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంజూరు చేసుకున్నామని తెలిపారు. రాజకీయంలో వ్యక్తిగతంగా మాట్లాడటం పద్దతి కాదని మంత్రి హితవు పలికారు. పేద ప్రజలకు శాచురేషన్ పద్ధతిలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల సన్న బియ్యం అందిస్తు న్నామని అన్నారు. పేదల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రోత్సహిస్తూ ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ తప్పనిసరిగా నెరవేరుస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సి పల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, పిడి హౌసింగ్ రాజేశ్వరరావు,ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# ఇకనుంచి ఇద్దరు తహసీల్దారులు

పరిపాలన కొనసాగించడం వల్ల ప్రజలకు సేవలు అందడంలో జాప్యం జరుగుతోందని ప్రభుత్వం గుర్తించిందని మంత్రి తెలిపారు. పెరుగుతున్న పట్టణ జనాభా.. పెరుగుతున్న పనిభారం రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా జరుగుతోంది. పరిశ్రమలు, విద్యా సంస్థలు, ఉద్యోగ అవకాశాలు పెరగడంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు అధికమయ్యాయి. ఫలితంగా మున్సి పాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో జనాభా భారీగా పెరిగింది. ఒకప్పుడు 50 వేల లోపు జనాభా ఉన్న పట్టణాలు ఇప్పుడు లక్షలు దాటుతున్నాయి. కానీ రెవెన్యూ వ్యవస్థ మాత్రం పాత నిర్మాణంలోనే కొనసాగుతోంది. చాలా పట్టణాల్లో ఇప్పటికీ ఒక్క తహశీల్దార్ కార్యాలయమే ఉండటం వల్ల భూముల రికార్డులు, సర్వేలు, ధ్రువీకరణ పత్రాల జారీ, ప్రభుత్వ పథకాల అమలు వంటి పనులు పేరుకుపోతున్నాయి. ధరణి సమస్యలు.. సర్వేల జాప్యం ప్రస్తుతం రెవెన్యూ శాఖ ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ధరణి పోర్టల్‌కు సంబంధించిన సమస్యలు ఒకటి. భూముల రిజిస్ట్రేషన్లు, మార్పిడి ప్రక్రియలు, పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ వంటి అంశాల్లో ప్రజలు తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి న పరిస్థితి నెలకొంది. అదేవిధంగా భూముల సర్వేలకు సంబంధించి ఫిర్యాదులు పెరుగుతున్నాయి. ఒక్క అధికారిపై పనిభారం ఎక్కువగా ఉండటంతో సర్వేలు, విచారణలు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. దీనివల్ల భూవివాదాలు మరింత తీవ్రతరం అవుతున్నాయి. కుల ధ్రువీకరణ పత్రాల కోసం తంటాలు విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలకు కుల ధ్రువీకరణ పత్రాలు కీలకం. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో విద్యార్థులు, యువత సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఈ సర్టిఫికెట్లకు డిమాండ్ అధికంగా ఉంది. ఒక్క తహశీల్దార్‌తో ఈ మొత్తం పనిని నిర్వహించడం కష్టసాధ్యంగా మారింది. మొదటి దశలో జనాభా అత్యధికంగా ఉన్న పట్టణాలకు ఈ వెసులుబాటు కల్పించే అవకాశం ఉంది. తద్వారా పరిపాలన వికేంద్రీకరణ జరిగి ప్రజలకు సేవలు మరింత త్వరగా అందుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజలకు చేరువయ్యే పరిపాల నఈ నిర్ణయంతో తహశీల్దార్ కార్యాలయాలపై ఉన్న ఒత్తిడి గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. పనుల విభజన జరగడంతో ప్రతి దరఖాస్తుపై సమయానుకూలంగా చర్యలు తీసుకునే వీలు కలుగుతుంది. అధికారులు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినడానికి మరింత సమయం కేటాయించగలుగుతారు. దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని అధికార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చ ప్రభుత్వ నిర్ణయంపై రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చ మొదలైంది. పట్టణ ప్రాంతాల్లో అదనపు తహశీల్దార్ల నియామకం చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్ అని పలువురు చెబుతున్నారు. గతంలోనూ ఈ అంశం చర్చకు వచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదని గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఈ దిశగా ముందడుగు వేయడంతో సానుకూల ఫలితాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. భవిష్యత్‌లో మరిన్ని సంస్కరణల సంకేతమా? అదనపు తహశీల్దార్ల నియామకం ఒక ప్రారంభమాత్రమేనని, భవిష్యత్‌లో రెవెన్యూ శాఖలో మరిన్ని సంస్కరణలు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. డిజిటలైజేషన్, సిబ్బంది బలోపేతం, సేవల సరళీకరణ వంటి అంశాలపై కూడా దృష్టి సారించనున్నట్లు సంకేతాలు ఉన్నాయి.

# స్త్రీ,శిశు సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

వేములవాడ, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ,శిశు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర శిశు సేవాపాతకాధికారి కార్యాలయం(సీడీపీ ఆఫీస్)ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వేములవాడ పట్టణంలోని 23 వార్డులో 14 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను విప్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమనికి పెద్ద పీట వేసిందని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలు పరిధిలో అంగన్వాడీ సిబ్బందికి అవసరమైన సౌకర్యాల కల్పన కోసం నిర్మించిన నూతన అంగన్వాడీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.1996లో చైల్డ్ డెవలప్‌మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలు ప్రారంభమైనప్పటి నుంచి అంగన్వాడీల పాత్ర ఎంతో కీలకమైందని గుర్తు చేసిన ఆయన, చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్య, క్రమశిక్షణతో పాటు గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వం ద్వారా బాలామృతం పంపిణీ, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, ప్రతి వారం కోడిగుడ్లు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్త్రీ–శిశు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలు ముందుకు తీసుకువెళ్తున్నామని చెప్పారు.నియోజకవర్గంలో ఇప్పటివరకు 46 కొత్త అంగన్వాడీ భవనాలకు మంజూరు లభించిందని, అదనంగా 27 పాత అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. ఒక్కో అంగన్వాడీ భవనానికి సుమారు రూ.12 లక్షల వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎక్కడైనా నిర్మాణాల్లో జాప్యం ఉంటే అంగన్వాడీ సిబ్బంది ప్రజాప్రతినిధుల ద్వారా లేదా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే గ్రామాల్లో మహిళా సంఘాల కోసం ఒక్కో భవనానికి రూ.10 లక్షలతో హాల్, అన్ని సదుపాయాలతో మహిళా సంఘ భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. నియోజకవర్గంలో 70 అంగన్వాడీ ఆయా ఖాళీలు, 15 అంగన్వాడీ టీచర్ ఖాళీలు ఉన్నాయని, వీటిని త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాలను మరింత ఆకర్షణీయంగా, సమర్థవంతంగా మార్చి చిన్నారుల పోషకాహార లోపం లేకుండా చూడాల్సి న బాధ్యత అందరిదని ఆయన అన్నారు.

# విజేత మ్యాన్ పవర్ కన్సల్టెన్సీపై పోలీసుల దాడులు

**114 పాస్పోర్టులు స్వాధీనం**

**కన్సల్టెంట్స్ నిర్వాహకుడు గంగాధర్ అరెస్టు**

**విదేశాలకు పంపిస్తామని అమాయకులను మోసం చేస్తే కఠిన చర్యలు : జగిత్యాల డీఎస్పీ రఘు చందర్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

గల్ఫ్ దేశాలకు పంపిస్తామని అమాయకులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మ్యాన్ పవర్ కన్స ల్టెన్సీ పై పోలీసుల దాడి చేసి 114 పాస్పోర్టు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగాజగిత్యాల పట్టణంలోని డి.ఎస్.పి కార్యాలయంలో సోమవారం డీఎస్పీ రఘు చందర్ విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డిఎస్పి రఘు చందర్ మాట్లాడుతూ పట్టణంలోని విజేత మ్యాన్ పవర్ కన్స ల్టెన్సీ యజమాని కాముని గంగాధర్ గల్ఫ్ లో ఉద్యోగం ఇప్పిస్తానని ఒక్కొక్కరి దగ్గర లక్ష 40 వేల రూపాయలు వసూలు చేసి విసిట్ వీసా తో వారిని మూడు రోజులు బొంబాయిలో ఉంచి అటు నుండి బెహరాన్ పంపించాడు అన్నారు

అక్కడ ఒక గదిలో వరిని నిర్బంధించారు అని పేర్కొన్నారుఅక్కడి నుండి ఒక్కొ క్కరు రెండు నుంచి మూడు లక్షల వరకు ఖర్చు చేసుకొని తిరిగి ఇండియాకు తీవ్ర కష్టాలు ఎదుర్కొని వచ్చారని పేర్కొన్నారుగత నెల 13వ తేదీన.

ఆరెల్లి రవీందర్ అనే బాధితుడు ఫిర్యాదు చేయగా ఆయన ఫిర్యాదు మేరకు పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల విజేత మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ నీ జగిత్యాల పట్టణ పోలీసులు దాడి చేసి 144 పాస్పోర్టులను స్వాధీనం చేసుకొని గంగాధర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా మాయమాటలతో గల్ఫ్ దేశాలకు పంపిస్తామని డబ్బులు లక్షలలో వసూలు చేయడం చట్టరీత్య నేరమని అలాంటి వారిపై చట్టపకారం చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారుఈ సమావేశంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్, ఎస్సై రవి కిరణ్ పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం..

## పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.

పెద్దపల్లి, ప్రభాతవార్త:

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని 6, 7, 8, 9, 12, 26, 27, 28, 29 వార్డుల్లో అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి సోమవారం రోజున భూమి పూజ శంకుస్థాపనలు



చేసి, వారికి ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో పలు వార్డులో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు భూమి పూజ వారందరికీ మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం అజెండాగా ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద, బందంపల్లి రాజీవ్ రహదారి వద్ద నూతన హై మాక్స్ లైట్స్ ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికనపల్లి రవికుమార్, గుజ్జుల కుమార్, పలు వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## దేవాలయానికి రూ.10వేల అందించిన మాక్ సెక్యూరిటీ కాంట్రాక్టర్

రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయానికి సోమవారం మాక్ సెక్యూరిటీ కాంట్రాక్టర్



మహంత్ అర్జున్ కుమార్ రూ.10వేలు విరాళంగా అందించారు. ఆర్జీ3 లో ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్టు నిర్వహిస్తున్న మాక్ సెక్యూరిటీ కాంట్రాక్టర్ మహంత్ అర్జున్ కుమార్‌ను ఇటీవల దేవాలయం సభ్యులు కలిసి ఆలయ అభివృద్ధికి సహకరించగలరని కోరగా రూ.10 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సెక్యూరిటీ కాంట్రాక్టర్ మహంత్ అర్జున్ కుమార్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ రావికంటి గుండయ్య, వైస్ చైర్మన్ గుండ శంకరయ్య, మాజీ చైర్మన్ దొంతుల సురేష్, కేశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 3 జిఎంకు గోదాదేవి కళ్యాణ ఆహ్వాన పత్రికను అందజేసిన సర్పంచ్

రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఈ నెల 14 వ తేదీన శ్రీ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో జరిగే గోదాదేవి కళ్యాణ ఆహ్వాన పత్రికను ఆర్జీ 3 జిఎం సుంకర మధుసూదన్‌కు సోమవారం జిఎం కార్యాలయంలో సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అందజేశారు. అలాగే గ్రామ అభివృద్ధి కోసం సింగరేణి సంస్థ సహకారంతో గ్రామంలో ఉన్న పలు సమస్యలు, హైమాస్ లైట్ల ఏర్పాటు కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిఎం సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారం తప్పకుండా అందజేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## సిగరెట్ షాక్!

### గోదావరిఖనిలో పొగరాయుళ్లకు కొత్త దెబ్బ

గోదావరిఖని, ప్రభాతవార్త:

సరదాగా బయటకు వెళ్లి దమ్ము కొట్టాలంటే ఇక రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి. గోదావరిఖని నగరంలో సిగరెట్ ధరలు ఒక్కసారిగా భారీగా పెరగడంతో పొగాకు వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. కరోనా విపత్తు సమయంలో రూ.10 ఉన్న సిగరెట్‌ను రూ.20కి పెంచిన వ్యాపారులు.. ఇప్పుడు మరోసారి షాక్ ఇస్తూ ఒక్కసారిగా రూ.25కు విక్రయిస్తున్నారు. గోదావరిఖనిలో ఆదివారం నుంచి ఈ ధరల పెంపు అమలులోకి వచ్చింది. నగరంలోని పలు ప్రాంతాల్లోని పాన్ టేలాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. వినియోగదారులు ధరల పెంపు గురించి ప్రశ్నిస్తే, ఏజెన్సీ వాళ్లే రేట్లు పెంచారు.. మా చేతిలో ఏమీ లేదు" అంటూ వ్యాపారులు సమాధానం ఇస్తున్నారు. నగరంలోని వివిధ పాన్ టేలాలకు పొగాకు ఉత్పత్తులను సరఫరా చేసే ఏజెన్సీలు ధరలు పెంచడంతో తప్పనిసరి పరిస్థితుల్లో తాము కూడా రేట్లు పెంచాల్సి వస్తోందని వ్యాపారులు చెబుతున్నారు. అయితే ఈ పెంపు వెనుక అధికారిక ప్రకటన లేకపోవడం గమనార్హం. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల భారంతో సతమతమవుతున్న సామాన్య ప్రజలపై ఈ సిగరెట్ ధరల పెంపు మరింత భారం మోపిందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజూ సిగరెట్ అలవాటు ఉన్నవారికి నెలాఖరు ఖర్చు గణనీయంగా పెరిగిందని అంటున్నారు. ధరల నియంత్రణపై అధికారులు స్పందించి, అనధికారిక ధరల పెంపును అడ్డుకోవాలని నగరవాసులు కోరుతున్నారు. లేకపోతే ఇష్టారాజ్యంగా ధరలు పెంచే వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట ఉండదన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త:

జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు బీజేపీ మండల అధ్యక్షులు ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఎనగంటి రాంమోహన్ రావు మాట్లాడుతూ సర్వమత సమ్మేళనంలో భారత దేశం తరపున పాల్గొని భారత దేశం గొప్పతనం, హిందూ మత ఔన్నత్యం గురించి ప్రపంచానికి తెలియజేసి బలమే జీవనం బలహీనతే మరణం, లే మేల్కొను నీ గమ్యం చేరే వరకు విశ్రమించకు అనేక సూక్తులను భారత దేశ యువతకు దిశ నిర్దేశం చేసిన ఆ మహనీయుని గొప్పతనాన్ని గురించి కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ వివేకానంద విగ్రహానికి పాలభిషేకం చేసి పూలమాల వేశారు. అనంతరం స్వీట్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మేరుగు రమేష్, ఆవుల రాజు, నగునూరి సురేష్, నాగుల అన్వేష్, గడ్డం తిరుపతి రెడ్డి, మేరుగు కనకయ్య, గొల్లపల్లి రాంరెడ్డి, ఒగ్గు మల్లేష్, కోడూరి రాజేశ్వర్, అందే శివప్రసాద్, గుంటి అశోక్, కేశెట్టి రమేష్, దీకొండ ఆంజనేయులు, బైరి భూమయ్య, పద్మశాలి మహిళా అధ్యక్షురాలు కొండ విజయ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అనుమతి లేని ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిగురుమామిడి, ప్రభాత వార్త:

ఆదివారం రోజున ఉదయం సమయంలో చిగురుమామిడి మండలం



కొండాపూర్ గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా దొంగతనంగా ఇందుర్తి వాగు నుండి ఇసుక రవాణా చేయుచున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. వీరు మాట్లాడుతూ టీఎస్ 36 టి 7982 నెంబర్ గల ట్రాక్టర్, డ్రైవర్ అయిన బోయిని రవీందర్ నారాయణపురం గ్రామం ట్రాక్టర్ యజమాని అయిన బండారి రవి, గొట్ల మిట్ట గ్రామం అనువారిని కూడా పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడితే కేసులు తప్పవని ఎస్సై అంటున్నారు.

## వీడిన యువకుడి ఆదృశ్యం మిస్టరీ..

### వ్యవసాయ బావిలో లభించిన కారు పరికరాలు

మానకొండూర్: ప్రభాతవార్త:

మానకొండూర్ మండలం ఊటూర్ గ్రామానికి చెందిన సంగెం రాజు(30)అనే యువకుడి ఆదృశ్యంపై మిస్టరీ వీడినట్లు మానకొండూర్ సిఐ సంజీవ్ సోమవారం తెలిపారు. సిఐ సంజీవ్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. ఊటూర్ గ్రామానికి చెందిన సంగెం నాగయ్యస్వరూప దంపతుల కుమారుడు సంగెం రాజు హైదరాబాద్ లో ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్నాడు. రాజు ఈ నెల 4న సాయంత్రం హైదరాబాద్ లో ఓ కారు ట్రావెల్స్ లో స్విఫ్ట్ డిజైర్ కారును సెల్ఫ్ డ్రైవింగ్ కు అద్దెకు తీసుకుని ఊటూరుకు బయలుదేరాడు. స్వగ్రామం వెళుతున్నానని, మిత్రులకు, తల్లికి చెప్పి బయలుదేరాడు. రాజు మరుసటి రోజు ఇంటికి రాకపోవడంతో రాజు ఆదృశ్యం అయినట్లు అనుమానంతో కుటుంబ సభ్యులు మానకొండూర్ పోలీస్ స్టేషన్లో ఈ నెల 5న ఫిర్యాదు చేశారు. ట్రావెల్స్ యాజమాన్యం జిపిఎస్ ట్రాక్ ఆధారంగా కారును వెతకడంతో వేగురుపల్లి గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో కారు ఉన్నట్లు కనుగొన్నారు. రాజు ఆదృశ్యంపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. వ్యవసాయ బావి వద్ద కారు వీల్ క్యాప్ లభించింది. కారు బావిలో పడినట్లు బావి గట్టుపై ఆనవాళ్లు కనిపించడంతో పోలీసులు వ్యవసాయ బావులు తోడే హిటాచి యంత్రాన్ని తెప్పించి బావిలో వెతకగా కారు బంపర్, డోర్ పరికరాలు లభించాయి. స్థానిక ఈతగాళ్లు బావిలో వెతకగా బావిలో దుర్వాసన రావడంతో రాజు మృతదేహం కూడా బావిలోనే ఉండే అవకాశం ఉన్నట్లు అనుమానం వ్యక్తమవుతున్నట్లు తెలిపారు. బావిలో నీరు అధికంగా ఉండటంతో విద్యుత్ మోటార్లు పెట్టి బావిలో నీటిని తోడుతున్నారు. బావిలో నుండి నీటిని తోడటం సోమవారం అర్ధరాత్రి వరకు పూర్తి అయ్యే అవకాశం ఉంది. నీరు పూర్తిగా తోడితే గాని మృతదేహం బావిలో ఉందా, లేదా అనేది తెలిసే అవకాశం ఉన్నట్లు సిఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సంజీవ్ తెలిపారు.

## గుర్తు తెలియని క్రూర మృగం దాడిలో దూడ మృతి

చిగురుమామిడి ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో గుర్తుతెలియని క్రూరమృగం చేసిన దాడిలో తన పాడి పెంపకం లేగ దూడ మృతి



చెందినట్లు గ్రామానికి చెందిన రైతు కాశబోయిన శ్రీనివాస్ ఆవేదన చెందుతున్నాడు. రైతు మాట్లాడుతూ తన వ్యవసాయ పొలం వద్ద పశువుల పాకలో ఉంచిన లేగ దూడను గుర్తు తెలియని క్రూరమృగం చంపి తిన్నట్లు రైతు తెలిపాడు. గడిచిన వారంలో సుందరగిరి గ్రామంలో దాదాపు నాలుగుకు పైగా లేగ దూడలు క్రూరమృగ దాడిలో మృతి చెందినట్లు సమాచారం.

కోరుట్ల వార్త



# స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

స్వామి వివేకానంద జయంతి వేడుకలను బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కల్లూరులో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద 1863లో జన్మించిన గొప్ప హిందూ సన్యాసి, ఆధ్యాత్మిక నాయకుడు, వేదాంత తత్వవేత్త, సామాజిక సంస్కర్త, ప్రఖ్యాత వక్త యని, ఆయన గురువు రామకృష్ణ పరమహంస బోధనల ద్వారా ప్రభావితులై, భారతదేశ సంస్కృతి, వేదాంతాన్ని ప్రపంచానికి చాటిచెప్పారన్నారు. ముఖ్యంగా 1893లో చికాగోలో ఇచ్చిన చారిత్రాత్మక ప్రసంగం ద్వారా ఖిరామకృష్ణ మిషన్‌ఖి స్థాపించి, యువతలో ఆత్మవిశ్వాసం, సేవాభావం, దేశభక్తిని పెంపొందించారన్నారు. ఆయన బోధనలు నేటికీ లక్షలాది మందికి



స్ఫూర్తినిస్తున్నాయని, 1893లో ప్రపంచ మతాల పార్లమెంటులో "అమెరికా సోదర సోదరీమణులారా!" అని ప్రారంభించిన ప్రసంగం ప్రపంచవ్యాప్తంగా హిందూమత గొప్పతనాన్ని చాటి చెప్పిందని కొనియాడారు. రామకృష్ణ మిషన్ ద్వారా విద్య, సామాజిక సేవ, నైతిక విలువలను ప్రోత్సహించడానికి వారు దోహద పడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీ ృనారాయణ, మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్, పెండెం గణేష్, సీనియర్ నాయకులు ఇందూరు సత్యం, జక్కుల జగదీశ్వర్, చిరుమల్ల ధనుంజయ్, ఇందూరి తిరుమల వాసు, రాచమడుగు శ్రీనివాసరావు, సుధవేణి మహేష్, పోతుగంటి శ్రీనివాస్, జక్కుల ప్రవీణ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాడిగే మహేష్, ఉపాధ్యక్షులు ఉరుమళ్ళ బ్రహ్మం (నరేష్), మ్యాకాల గణేష్,తోట రాజేశం, ముల్క ఆంజనేయులు, ఒల్లోజి నాగేష్, కార్యదర్శి చెట్టుపెల్లి ఓం ప్రకాష్, గుద్దేటి రాజేందర్, కస్తూరి జ్ఞానేశ్వర్, ఉప్పులూటీ రాఘవులు, నవీన్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్, కిషన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి, ప్రేమ్ సాగర్, బిజెపి, బిజెవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేరణ యూత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని ప్రేరణ యూత్ ఆధ్వర్యంలో సోమవారం వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివేకానందుని సూక్తులు ఆశయాలు నేటి యువతకు ఆదర్శనీయ మని యువతకు విద్య తో పాటు క్రీడలు అవసరమన్నారు. నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు గురువులు కూడా విద్యార్థులను విద్య తో పాటు ఇతర ఆటలు సాంకేతికత అవకాశాలపై దృష్టి పెట్టించి తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గోదారంగనాథుల కళ్యాణంలో జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం గోదా రంగనాథుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకలు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదారంగనాథుల కృపాకటాక్షాలతో ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు. అలాగే ఆలయ ప్రాంగణంలో సిసి నిర్మాణానికి 5 లక్షల రూపాయల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో సోమవారం మృతి చెందిన కోరుట్ల మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు నీలగిరి విజయలక్ష్మి ్మ మోహన్ రావు ల మామ, కోరుట్ల పట్టణానికి చెందిన ఈనాడు పాత్రికేయులు సురేష్ మాతృమూర్తి మృతి చెందగా వారి మృతదేహాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన ఇరువురు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కృష్ణారెడ్డి తదితరులున్నారు

## ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వయనాడు పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వడి కృష్ణారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు నయీమ్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని ఆదర్శ నగర్ కి చెందిన వంగరి రమ్యసుధ (34) సోమవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వివరాల ప్రకారం రమ్య సుధ వరంగల్ లోని గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. సంక్రాంతి సెలవుల నిమిత్తం తన ఇంటికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో ఇంట్లో జరిగిన చిన్న గొడవ తో మనస్థాపానికి గురైన రమ్యసుధా ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కోరుట్ల సివిల్ హాస్పిటల్ కి తరలించారు. విషయం తెలిసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు. యువతి మృతికి కారణాలింకా తెలియరాలేవు. మృతురాలికి భర్త శ్రీధర్ తో పాటు ఇద్దరు పిల్లలున్నారు.

## ఘనంగా మాస్ట్రో జూనియర్ కళాశాల 9వ వార్షికోత్సవ వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని మాస్ట్రో జూనియర్ కళాశాల 9వ వార్షికోత్సవం, ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సమావేశం స్థానిక ముక్క కన్వెన్షన్ హాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు మార్గ నిర్దేశం చేసేది ఇంటర్మీడియట్ దశ అని, వాటిని సాధించేందుకు విద్యార్థులు కృషి చేసుకోవాలన్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని కోరారు. జనవరి 12 జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో కృషి చేస్తున్న మాస్ట్రో యువ పురస్కార్ 2026 ప్రేరణ, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులకు అవార్డులు అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆకుల రాజేష్, పలు విద్యాసంస్థల నిర్వాహకులు సత్యనారాయణ, మహదేవ్, రాజేంద్రప్రసాద్, దీపక్, శ్రీనివాస్, ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి వేడుకలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండల లోని కట్లకుంట, మేడిపల్లి మండల కేంద్రంలో జాతీయ యువదినోత్సవం సందర్భంగా వివేకానందుని 163 వ జయంతి ఉత్సవాల్లో భాగంగా చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, యువతలో ఉత్సాహం నింపి భారత దేశ ఖ్యాతిని విశ్వవ్యాపితం చేసిన అయన స్ఫూర్తిని కొనియాడారు. నిన్ను నిర్వీర్యం చేసేఆలోచనలకూ దూరంగా ఉండాలని, ఇనుప నరాలు ఉక్కు కండరాలతో యువత దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావాలని నేర్పించిన మహనీయుడన్నారు. మానవసేవే మాధవ సేవగా జీవించాలన్న అతని మాటలు ఆశయాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి దామోదర్, ఎస్ఎన్. రెడ్డి, మేడిపల్లి మాజీ ఉపసర్పంచ్ గోస్కి మధు, బండారి నరేష్ లతో పాటు యువకులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేపించుకోవాలి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలం లోని పోరుమల్ల గ్రామంలో సోమవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ క్యాంపు నిర్వహించారు. వ్యవసాయ సంబంధిత ప్రభుత్వ పథకాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పొందాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ రైతులను కోరారు. క్యాంప్ ను సందర్శించిన వ్యవసాయ అధికారి, ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఏఈవో, మీసేవ ద్వారా గాని తమ ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్, ఆధార్ లింక్ ఉన్న మొబైల్ తో వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమల్ల సర్పంచ్,గుయ్య అంజన్న మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్, ఉప సర్పంచ్, ఏఈఓ రాదా రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ పనితీరుపై సమగ్ర సమీక్ష

**- పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా-ప్రోత్సాహకాలు**

**ఇయర్లీ క్రైమ్ మీటింగ్‌లో జిల్లా ఎస్పీ కీలక ఆదేశాలు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పెండింగ్ కేసుల సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారుజగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఇయర్లీ క్రైమ్ మీటింగ్ సమావేశంలో, గడిచిన సంవత్సరంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు , ఇతర విభాగాల పనితీరుపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సమగ్రంగా సమీక్షి ంచారు. వివిధ రకాల నేరాలలో చోటు చేసుకున్న హెచ్చుతగ్గులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత 2024 సంవత్సరంతో పోల్చితే 2025 సంవత్సరంలో నేరాల తగ్గుదల కనబరిచారని దీనికి కృషి చేసిన అధికారులను అభినందించారు. గత సంవత్సరంతో పోలిస్తే గ్రేవ్ కేసులను చాలా వరకు



నియంత్రించగలిగామని అన్నారు. పెరిగిన నేరాలపై కారణాలను విశ్లేషించి, పెండింగ్ కేసులను అత్యంత ప్రాధాన్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. గడిచిన సంవత్సరం పోలీస్ స్టేషన్ల పనితీరు, కేసుల దర్యాప్తులో సాధించిన పురోగతిని సమీక్షి ంచుకుంటూ, రానున్న రోజుల్లో మరింత దృఢ సంకల్పంతో పని చేయాలని సూచించారు. పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు స్పష్టమైన ప్రణాళికతో చర్యలు చేపట్టాలని తెలిపారు. డీఎస్పీలు, సీఐలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ తనిఖీ చేసి, నమోదైన కేసుల స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ సంబంధిత ఎస్ఐలకు దర్యాప్తుపై అవసరమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి: మహిళలు, బాలికలు, చిన్నపిల్లలపై జరిగే నేరాల విషయంలో ఎలాంటి నిర్లక్ష ్యం తగదని, నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళల భద్రతకు సంబంధించి నమోదయ్యే కేసులను అత్యంత ప్రాధాన్యతతో విచారించాలని, బాధితులకు వెంటనే న్యాయం అందేలా దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. నేర నివారణకు చర్యలు సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీ భాగంగా ప్రతి పట్టణం, కాలనీ, గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూతగాదాలు, పాత కక్షలతో నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై అవసరమైతే కొత్తగా రౌడీషీట్లు ఓపెన్ చేయాలని సూచించారు. అక్రమ వ్యాపారాలపై ఉక్కుపాదం: చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, జిల్లా-రాష్ట్ర సరిహద్దుల నుండి గంజాయి సరఫరా చేసే మూలాలు, కీలక వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీఖాన్, రవీందర్, శ్రీనివాస్, కిరణ్ కుమార్, వేణు, సైదులు సీ.ఐ లు సుధాకర్, కరుణాకర్, రామ్ నరసింహారెడ్డి, సురేష్, రవి మరియు ఎస్ఐలు, డి సి ఆర్ బి ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షునిగా బొలిశెట్టి గంగారెడ్డి

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గా నియామకం అయిన బొలిశెట్టి గంగారెడ్డి (తాటిపల్లి సర్పంచ్) జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని పార్టీ కార్యాలయం జగిత్యాల లో మర్యాద పూర్వకంగా కలవగా గంగారెడ్డి నీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులుగా ఎన్నిక కావడానికి సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నరసింగరావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జగిత్యాల జిల్లా సర్పంచుల సమస్య పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని మంత్రి ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. సహకరించిన అన్ని మండలాల సర్పంచులకు అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి జగిత్యాల మండల ఫోరమ్ అధ్యక్షులు కట్ట రాజేందర్, సర్పంచులు నోముల శేఖర్ రెడ్డి, మేడిపల్లి ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణిపలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 36**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించాలి

**202728 విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా సమీకృత గురుకులాలలు ప్రారంభించాలి డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు....**

**ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పై సమీక్ష..**

**ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థుల ను సిద్ధం చేయాలి....**

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

202728 విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ప్రారంభించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు



సోమవారం హైదరాబాద్ నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారుల కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతి పై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పని తీరు పురోగతి పై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, 202728 విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అంశం పై జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్ ఆర్డీవోలు, జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి , జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, డి ఈ ఓ రామ్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కంపోస్ట్ షెడ్డును సందర్శించిన కల్లెడ గ్రామపంచాయతీ పాలక వర్గం

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామ పంచాయతీ!!పాలక వర్గం ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలక వర్గ సభ్యులు సమావేశమై గ్రామ అభివృద్ధి, పారిశుధ్యంపై చర్చించారు. సమావేశం అనంతరం సభ్యులందరూ కలిసి గ్రామ సమీపంలోని కంపోస్ట్ షెడ్‌ను సందర్శించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, ప్లాస్టిక్ రహిత గ్రామం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాళ్ళవాగు నుండి నీటి విడుదలకు విప్ కు వినతి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



నిజామాబాద్ జిల్లా కోనాపూర్ రాళ్ళవాగు నుండి ప్రధాన కాలువ ద్వారా భూషణ్ రావుపేట వైపు నీటిని వదిలేలా చర్యలు తీసుకోవాలని ఆత్మకూర్ గ్రామ రైతులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వేములవాడ లో సోమవారం వినతిపత్రం అందచేశారు. రాళ్ళవాగు నుండి ఉన్న ప్రధాన కాలువ కు ఆత్మకూరు వైపు నీరు వెళ్లడానికి ఒర్రె కు గల తూము తెరిపించాలని, దీంతో అటు భూషణ్ రావు పేట్,ఇటు ఆత్మకూరు గ్రామ రైతులకు నీటి ఎద్దడి తీరుతుందని విప్ కు రైతులు విన్నవించారు.అలాగే తూము నుండి పైపులు వేయిస్తే.. పైపుల ద్వారా పెద్ద వాగులోకి నీరు చేరి ప్రతీ ఒక్కరికి ఉపయోగక్నరగా ఉంటుందని పేర్కొన్నారు. కాగా రైతుల సమస్య తీర్చడానికి తన వంతుగా తప్పకుండా కృషి చేస్తానని విప్ తెలిపారు.అలాగే ఇటీవల గెలుపొందిన ఆత్మకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులను ఆది శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రనమలో రైతులు కాటిపెల్లి ప్రదీప్ రెడ్డి, తిపిరెడ్డి జీవన్ రెడ్డి,మాసం చిన్న రాజం,మగ్గిడి భూమరెడ్డి,కుంట గంగారెడ్డి,కాసిరెడ్డి హన్మాండ్లు,ఏలేటి రాకేష్,దేశవేణి సత్యనారాయణ,బాలరాజు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 13నుండి దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం అన్నారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వడి నర్సింగరావు ఆదేశాలతో ఈనెల 13న (మంగళవారం)పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరణ ఉంటుందన్నారు.14 న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని,దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు ఎవరికీ టికెట్ వచ్చినా, సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఈసమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రోళ్ల హన్మాండ్లు యాదవ్,యామ రాజయ్య,జెట్టి లక్ష్మణ్,సంతోష్ రెడ్డి, ముఖీమ్,భరత్,తదితరులు పాల్గొన్నారు.

## యువతకు దిశా నిర్దేశం.. వివేకానంద బోధనలు

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు.

**మెట్ పల్లి,ప్రభాతావార్త:** వివేకానంద బోధనలు దిశా నిర్దేశం అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి జువ్వాడి నర్సింగ రావు సోమవారం పూలమాలలు వేసి,కేక్ కట్ చేసారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివేకానంద బోధనల్లో సేవకు ప్రత్యేక స్థానం ఉందని,సమాజంలో యువతలో సేవభావం పెరిగినప్పుడే నిజమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మాజీ కౌన్సిలర్ ఎర్రోళ్ల హనుమ్నాడ్లు,ఎండోమెంట్ చైర్మన్ కొమ్ములసంతోష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ జెట్టి లక్ష్మణ్,ఎం ఏ ముఖిమ్,ఎస్ కె ముఖిమ్, బత్తుల భరత్,మీసేవ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం మెట్టుపల్లి పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసిన ప్రైవేటు పాఠశాలల యజమాన్యం సంఘం మెట్పల్లి అధ్యక్షులు పుల్ల ప్రదీప్ గౌడ్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం రాష్ట్ర నాయకులు ఎన్నమనేని రామారావు,దొంతుల రాజకుమార్, విబి మహర్షి, గంగాధర్, రాజేశ్వర్ గౌడ్, కొట్టాల గంగారెడ్డి, చంద్రశేఖర్, రాజ్ కుమార్,తుప్పారపు నాగయ్య ఏలేటి ముత్తయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ... భారతదేశంలో యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని వీరులుగా ప్రతి పౌరుడు ఒక సైనికునిగా తయారవ్వాలని దేశ రక్షణ కొరకు ప్రతి యువత ముందుండాలని దేశంలోని యువత ప్రతి రంగాల్లో ముందుండాలని యువత సంకల్పంతో సాధించలేనిది ఏది ఉండదు యువత సంకల్పం వరం లాంటిదని అందుకే ప్రతి ఒక్కరు దేశ సైనికునిగా తయారు కావాలని మత్తు పదార్థాలకు అలవాటు కావద్దని ఈ సందర్భంగా కోరారు

## మెట్‌పల్లి , కోరుట్ల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం

టిఆర్పి రాష్ట్ర కార్యదర్శి ఆకుల హన్మాండ్లు.



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** మెట్‌పల్లి , కోరుట్ల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం. మెట్‌పల్లి పట్టణ అభివృద్ధి మరియు సామాజిక రాజ్యాధికారమే లక్ష్యంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సత్తా చాటబోతోందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ ఆకుల హన్మాండ్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ... తీన్మార్ మల్లన్న ఆశయాలకు అనుగుణంగా, మెట్‌పల్లి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో, కోరుట్ల మున్సిపాలిటీ అన్ని వార్డులలో నిబద్ధత కలిగిన అభ్యర్థులను బరిలోకి దింపుతున్నట్లు ప్రకటించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలు, యువత మరియు బహుజన బిడ్డలు ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1 నుంచి చివరి 26 వార్డు వరకు పోటీ చేయాలనుకునే ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించాలని అన్ని పేర్కొన్నారు.బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ వర్గాలకు మరియు ప్రజా పోరాటాల్లో పాల్గొన్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అభ్యర్థులు తమ బయోడేటా మరియు వార్డు సమస్యల వివరాలతో కూడిన దరఖాస్తులను మెట్‌పల్లి పట్టణ పార్టీ సమన్వయకర్తలకు లేదా నేరుగా మెట్పల్లి పట్టణంలోని గాజులపేట కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.మెట్‌పల్లి మున్సిపాలిటీని అవినీతి రహితంగా మార్చేందుకు, సామాన్యుడికి రాజ్యాధికారం అందించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలి అని ఆకుల హన్మాండ్లు కోరారు.

## ఘనంగా గోదా దేవిరంగనాథుల కళ్యాణం

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సంజయ్.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో, మెట్‌పల్లి పట్టణంలోని ఎస్సారెస్పీ రామాలయంలో గోదాదేవి- రంగనాథుల కల్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని, పట్టు వస్త్రాలు సమర్పించారు.కార్యక్రమంలో భాగంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి ప్రత్యేకంగా మంత్రపూర్వక ఆశీర్వచనం అందజేశారు.స్వామి కృపతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, శాంతిసౌఖ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే సంజయ్ ఆకాంక్షించారు.

# మెట్‌పల్లి వార్త

## రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున జనసేన పార్టీ అభ్యర్థులు పోటీ చేయడం జరుగుతుందని కోరుట్ల నియోజకవర్గ పీ.వో.సి రామారావు తెలిపారు, ఈ సందర్భంగా మెట్పల్లిలో పలు వార్డులకు సంబం ధించిన నాయకులు మారుతి,కోటగిరి అరుణ్ గౌడ్,గోపి లు జనసేన పార్టీలో చేరారు, వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో యూసుఫ్ నగర్ ఉప సర్పంచ్ రమేష్, పార్టీ సీనియర్ నాయకులు అజయ్ కుమార్, ఎలుగందుల అజయ్ కుమార్, అడ్ హాక్ కమిటీ యువత విభాగం నుండి సాయి కృష్ణ, జన సైనికులు అజయ్, రంజిత్, బెజ్జరపు వినోద్ కుమార్,రమేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ యూత్ డే

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



నేషనల్ యూత్ డే సందర్భంగా మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఖాదీ వాణిజ్య సముదాయంలో గల కుట్టు శిక్షణ కేంద్రం వద్ద సోమవారం యువతకు షటిల్ బ్యాట్లను క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు, ఇల్లెందుల శ్రీనివాస్, క్లబ్ సభ్యులు, కుట్టు శిక్షణా కేంద్రంలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటర్ జాబితా విడుదల

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశించిన షెడ్యూల్ ప్రకారం సోమవారం వార్డుల వారీగా తుది ఫోటో ఓటర్ల జాబితాను మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ విడుదల చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వార్డుల వారీగా తుది ఫోటోతో కూడిన ఓటర్ల జాబితాను ప్రచురించి విడుదల చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, టిపిఓ రాజేంద్రప్రసాద్, టిపిఎస్ అశోక్, ఆర్ వో మీర్జా అజ్మతుల్లా బేగ్, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

అటవీ భూములను ఆక్రమించి సాగు చేస్తే కఠిన చర్యలు తప్పవని డివిజన్ అటవీ శాఖ రేంజ్ అధికారి అంజలి హెచ్చరించారు. గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలోని అటవీ ప్రాంతంలో చదును చేసిన వివాదాస్పద కందకం స్థలాన్ని సోమవారము పరిశీలించారు. కందకం ఆనుకొని ఉన్న రైతులు కావేటి బాలమల్లు, రాములు ను అధికారులు అడిగి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతానికి చెందిన కందకం పై ఉన్న చెట్లను నరికివేసి చదువు చేశారని కొంతమంది రైతులు ఆరోపించారు. తొలగించిన చెట్లకు తొలగించిన వారి నుండి వాటికి సంబంధించి జరిమానా విధించనున్నట్లు డిఆర్ఓ ఈ సందర్భంగా తెలిపారు. అటవీ ప్రాంతంలో ఉన్న రైతులు తమ తమ హద్దుల్లోని పొలాలనే సాగు చేసుకోవాలని అటవీ



ప్రాంతాన్ని ఆక్రమించడానికి ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు. స్థలాన్ని పరిశీలించిన వారిలో గ్రామ సర్పంచ్ నక్క శ్రీకాంత్, వార్డు సభ్యులు గాడి చర్ల రాకేష్, ఎఫ్ఆర్వో లు రమేష్, జ్యోతి లతోపాటు అటవీ సిబ్బంది తదితర రైతులు పాల్గొన్నారు

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామ సర్పంచ్ బాలసాని పరుశరాములు,ఉప సర్పంచ్ ఇమామ్ ల ఆధ్వర్యంలో గ్రామ యువకులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పరశురాములు మాట్లాడుతూ స్నేహపూరిత వాతావరణం లో క్రీడలను ఆడుకోవాలని యువతకు సూచించారు.క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని అన్నారు.ఈ టోర్నీలో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి 5000 రూపాయలు,రెండవ బహుమతి 3000 రూపాయలు,మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్,మ్యాన్ ఆఫ్ ద సిరీస్,షీల్డ్స్



అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరశురాం,ఉపసర్పంచ్ ఇమామ్,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని వివేకానంద కాలనీలో స్వామి వివేకానంద విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానంద సమాజానికి ఆదర్శప్రాయుడని అన్నారు.ప్రతి ఒక్కరు ఆయన ఆశయా సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీ ్మరాజం,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ నేరల నరసింగం గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు మునిగల రాజు,సీనియర్ నాయకులు రాపల్లి ఆనందం,మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి,నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ భవనం పెండింగ్ పనులు ప్రారంభం



**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ భవన పెండింగ్ పనులను సర్పంచ్ గుగ్గిళ్ల లావణ్య నర్స య్య,పాలక వర్గం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంశీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ రాజు,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజావాణిలో 122 దరఖాస్తులు స్వీకరణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కారం చేయాలని సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. జిల్లా సమకృత కార్యాలయ సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 122 దరఖాస్తులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నో హెల్మెట్.. నో పెట్రోల్

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 12, ప్రభాతవార్త**

పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా జాతీయ మాసోత్స వాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని పెట్రోల్ బంక్ యజమానులతో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. దేశంలో గత ఏడాది 4,80,000 ప్రమాదాలు జరిగాయని, దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రతి రోజు రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మృతి చెందుతున్నారని వివరించారు. జిల్లాలో గత ఏడాది 290 ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ప్రాణ నష్టం జరిగేది ద్విచక్ర వాహన దారులేకేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు చేయాలని, బంక్ లలో పని చేసే సిబ్బందికి ఈ సమాచారం చేరవేసి పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.

## ప్రజావాణిలో 122 దరఖాస్తులు స్వీకరణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కారం చేయాలని సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. జిల్లా సమకృత కార్యాలయ సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 122 దరఖాస్తులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్,పబ్లిక్ టాయిలెట్ కోసం జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు వినతి.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త**

..తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బస్టాండ్,పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలం గా ఏర్పాటు అయ్యి ఏండ్లు గడుస్తున్న అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. వివిధ పనుల కోసం మండలానికి వస్తున్న ప్రజలకు బస్టాండ్,టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు,అవస్థలు ఎదుర్కొంటున్నారు అని అన్నారు.పదివేల పై చిలుకు జనాభా ఉన్న మండల కేంద్రంలో బస్టాండు,పబ్లిక్ టాయిలెట్స్ లేకపోవడం గమనార్హం అని అన్నారు.గతంలో ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఈ సమస్య తీరడం లేదని,ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రజల సమస్యను తీర్చాలని గ్రామస్తులు కోరారు.

# సిరిసిల్ల వార్త



## స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పూల మాలలు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ ప్రకారం వాహనాలను నడపాలి

**"సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 108 అత్యవసర అంబులెన్స్ వాహనాలను జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ ప్రకారం వాహనాలను నడపాలని డ్రైవర్లకు సూచించారు. అంబులెన్స్ లోని ఆక్సిజన్ నిల్వలను, వెంటిలేటర్, మానిటర్,అంబు బ్యాగ్, పల్స్ ఆక్సీమీటర్, గ్లూకోమీటర్,ఇంక్ బేటర్, పనితీరును ప్రతిరోజు పరిశీలించాలన్నారు. అత్యవసర సమయంలో క్షతగాత్రునికి అందించే మందుల ఎక్స్పైరీ తేదీలను పరిశీలించారు. వాహనంలోని రికార్డులను పరిశీలించారు . అత్యవసర సమాచారం అందుకున్న వెంటనే అతి తొందరగా సంఘటనా స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స నిర్వహిస్తూ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు 24 గంటలపాటు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో 108 సిబ్బంది పెద్ది శ్రీనివాస్, జలగం సత్యసాగర్,పోచంపల్లి పరశురాములు, మదన్,మొగిలి సుధాకర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**"సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

:క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని వేములవాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా టీచర్స్ ప్రీమియం లీగ్ సీజన్ 5 కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య బోధించే ఉపాధ్యాయలు క్రీడల పట్ల మక్కువతో దివంగత మంకు రాజయ్య యాదిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గతంలో పాఠశాలల్లో గంట పాటు అటల పోటీలకు ప్రత్యేక పీరియడ్ ఉండేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల్తో ఫ్రెండ్లీగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సుమారు 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు.

గతంలో జీతాలు నెల మధ్యలో వచ్చేవని కానీ నేడు నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.సిరిసిల్ల పట్టణంలో క్రీడాకారుల కోసం 5 ఎకరాల స్థలం కేటాయించామని తెలిపారు.ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తన్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు

జగిత్యాల వార్త

# ఎన్నికల విధులకు మినహాయింపు ఇవ్వండి

## కేంద్ర మంత్రికి వినతిపత్రం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



కేంద్ర మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న తల్లిదండ్రులైన ఉపాధ్యాయులకు రానున్న మున్సిపల్ ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ (సెటా) రాష్ట్ర ప్రధానకార్యదర్శి అట్ల శ్రీనివాస్ రెడ్డి భారత ప్రభుత్వ హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు నిరంతర పర్యవేక్షణ, థెరపీ, మందులు, భావోద్వేగ భద్రత తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న పిల్లల తల్లిదండ్రులైన ఉపాధ్యాయులను ఎన్నికల విధులకు నియమించడం వల్ల పిల్లల అభివృద్ధి, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని కేంద్ర మంత్రి కి వివరించినట్లు తెలిపారు. ఈ విషయంపై మంత్రివర్యులు సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు రాష్ట్ర ప్రధానకార్యదర్శి అట్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.పస్. జిల్లా బాధ్యులు ముదిగంటి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# అలిశెట్టి అక్షరాలు...సమాజ హితాన్ని కోరాయి

## సినీ కథా రచయిత పెద్దింటి అశోక్ కుమార్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..**



అలిశెట్టి రచనలు కణికలు లాంటివి, ఆయన సాహిత్యం సమాజ హితాన్నికోరాయి, యువతరానికి అలిశెట్టి సాహిత్యం ఆదర్శంగా నిలిచిందని సినీ కథా రచయిత అలిశెట్టి జీవిత సాఫల్య పురస్కార గ్రహీత పెద్దింటి అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో అక్షర సూరీడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి కార్యక్రమం స్థానిక శివసాయి రెసిడెన్సీ యందు నిర్వహించారు. అలిశెట్టి చిత్ర పటానికి డి సి సి అధ్యక్షుడు గాజంగి నందయ్య, తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పూల మాలలు వేసి రెండు నిమిషాలు మోనం వహించి ఘనంగా నివాళులర్పించారు. అలిశెట్టి సాహిత్య అవార్డ్సు ను ఉరిమల్ల సునంద, లక్కరాజు శ్రీలక్షీ ్మ, మేరుగు అనూరాధ, మాదురి అనిత, కోరుకంటి కిరణ్మయి, మద్దెల ప్రభాకర్, నవీన్ లకు డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య, తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కవుల కవయిత్రుల అలిశెట్టి కవితగానం అలరించింది. ప్రముఖ కథా రచయిత కె.వి. నరేందర్, కవయిత్రి అయిత అనిత, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బోయినపల్లి ఆనందరావు, అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ చిందం సునీత, వంగ గీతారెడ్డి, టి.వి. సూర్యం, గెటప్ శ్రీనువాస్, రాజా రామ్ మోహన్ రెడ్డి, ములస్తం లావణ్య, గంగం జల, రాధ, రమాదేవి, రఘు వర్మ, రుద్ర మాణిక్యం, సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన గీత కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామానికి చెందిన మూల గంగరాజం గౌడ్ ప్రమాదవశాత్తూ తాటి చెట్టు పై నుండి పడి మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, ప్రభుత్వం ద్వారా గంగరాజం కుటుంబాన్ని ఆదుకుంటామని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారువెంట సర్పంచ్ గంగోత్రి పరశురామ్ గౌడ్, మాజీ సర్పంచ్ మహేశ్వర రావు, మాజీ ఎంపిటిసి రాజన్న, శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.



# రోడ్డు భద్రత కోసం 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమలు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 13 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతపై అవగాహనను ప్రతి తెలంగాణ పౌరుడి వరకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎస్పీ వివరించారు. సీనియర్ అధికారుల నుంచి చివరి స్థాయి సిబ్బంది వరకు అందరూ సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలు, మరణాలను తగ్గించడం, డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత, ఎన్జీవోలు, కార్పొరేట్ సంస్థలు, మీడియా, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖలు, న్యాయవ్యవస్థల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. పది రోజుల కార్యక్రమంలో భాగంగా డిఫెన్సివ్ డ్రైవింగ్, గ్రామీణ రోడ్డు భద్రత, డ్రంక్ డ్రైవింగ్పై జీరో టాలరెన్స్, వాహనదారుల్లో హెల్మెట్, సీట్బెల్ట్ తప్పనిసరి వినియోగంపై అవగాహన పెంపొందించడంతో పాటు, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ దాటడం వంటి ప్రమాదకర అలవాట్లను నివారించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు. హైవేలపై ఆటోల ఓవర్లోడింగ్, యూనిఫాం నిబంధనలు, హైబీమ్ లైట్ల వినియోగం, ఎడమ వైపు నుంచి ఓవర్టేకింగ్ వంటి అంశాలపై కూడా ప్రజల్లో చైతన్యం కల్పించనున్నట్లు చెప్పారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో సంబంధిత పోలీస్ అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో సర్పంచ్ల ఆధ్వర్యంలో గ్రామ ట్రాఫిక్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# రామకృష్ణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి రంగ వల్లుల పోటీలు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో రామకృష్ణ విద్యాసంస్థలలో రంగవల్లి మరియు ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విద్యార్థులకు సంబంధించిన పలు సూచనలు చేశారు. రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి యొక్క గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారులు శ్రీ శ్రీ విళీజు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పల్లెర్ల నరేష్ , రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్ అధ్యాపక బృందం మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు

# స్వామి వివేకానంద కు ఘనంగా నివాళులు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..**



జగిత్యాల పట్టణం లోని స్వామి వివేకానంద మిని స్టేడియం లో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద స్వామి జయంతి సందర్భంగా సోమవారం వాకర్స్ ఘనంగా నివాళులు అర్పించారు. వాకర్స్ వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద ఆశయాలకు, సందేశాలని పాటించలన్నారు.. అయన జీవితం, బోధనలు యువతకు స్ఫూర్తి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అయన జన్మదినం పురస్కరించుకొని యువజన దినోత్సవం గా ప్రకటించింది.. ఈ కార్యక్రమం లో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల వెంకన్న, కార్యదర్శి శ్రీనివాస్, గౌతమ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సిపెల్లి రవీందర్, విఠలయ్య, కృష్ణ రెడ్డి, వాకర్ సభ్యులు పాల్గొన్నారు.

# డే కేర్ సెంటర్ ప్రారంభం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**




జిల్లాలో ఒంటరిగా ఉన్న సీనియర్ సిటీజేన్స్(వృద్ధుల)కోసం బైపాస్ రోడ్డులో వయో వృద్ధుల సంక్షేమ శాఖ తరపున డే కేర్ సెంటర్ ను సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి బి.నరేశ్ మాట్లాడుతూ వృద్దులు సామాజికంగా ఆరోగ్యంగా ఉండేందుకు ఈ డే కేర్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు .తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ మంత్రి ఆడ్లూరి లక్ష్మన్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలోని జెరియాట్రిక్ విభాగంతో డే కేర్ కేంద్రానికి లింక్ చేయడంతో వైద్యపరీక్షలతో పాటు, ఫిజియో థెరపీ సేవలు కూడా వృద్దులు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావ్, పూసాల అశోక్ రావు, ఎమ్.డి.యాకూబ్, సత్యనారాయణ, ఎమ్.డి.ఇక్బాల్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కథలపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపు రెడ్డి, మల్యాల అధ్యక్షుడు ముకుంద దేవారెడ్డి, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య, సూపరెండేంట్ చంద్రమోహన్, సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామానికి చెందిన మూలా గంగరాజం 55 సోమవారం రోజున గ్రామ శివారు లో తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మోకు జారి చెట్టు పై నుండి కింద పడిపోవడంతో చేతులకు, కాళ్లకు, ఛాతి భాగంలో బలమైన గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య మూలా లక్షి ్మ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మండలం లోని రేణికుంట గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యంలో అయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ



యువతకు స్ఫూర్తి ప్రదాత, భారతదేశ ఔన్నత్యాన్ని దశదిశలకు చాటిన మహోన్నత వ్యక్తిఅని దేశానికి వెన్నుముకలాంటి యువత, వివేకానంద స్వామిని ఆదర్శం తీసుకొవాలని అన్నారు. పర్లపల్లి లో.....భారతీయ ఆధ్యాత్మిక తాత్వికుడు స్వామి వివేకానందుని 163 వ జయంతి వేడుకలను పర్లపల్లి గ్రామం లో సోమవారం నిర్వహించారు. బీజేపీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా వివేకానందుని చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, రాజశేఖర్,కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,వార్డు సభ్యులుతాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,బోయిని శంకరయ్య, పోతుగంటి అనిల్,కొర్రి వంశీ, కనపర్తి వెంకటవ్వ చంద్రశేఖర్ భవాండ్ల ప్రవీణ్, బోయిని సతీష్,గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీధర్, కారోబార్ శ్రీనివాస్, పాలకేంద్రం ఛైర్మన్ తమ్మనవేణి శ్రీనివాస్ యాదవ్,నాయకులు గొల్లపెల్లి మల్లేశం, మెరుగు మణిదీప్,వేములవాడ సాయి,ఇటుకల హరీష్, కర్ర సతీష్, తమ్మనవేని మహేష్, పడల మల్లేశంతదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల డైరీ ఆవిష్కరించిన సీఎం ..

**కరీంనగర్, (మానకొండూర్), ప్రభాతవార్త:**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 2026 నూతన సంవత్సరం డైరీని హైదరాబాద్ సచివాలయంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేపట్టారు. సీఎం వెంట రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్ ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్యామ్ ఉద్యోగుల సమస్యల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఉద్యోగులందరూ కలిసి పనిచేస్తేనే రాష్ట్రం అభివృద్ధిలో ఉంటుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడిన మిమ్ములను విస్మరించడం ఉండదని , తప్పనిసరిగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. నేను ఏదో ఒక సమస్య పరిష్కరిస్తానని మీరు ఆశిస్తారు కాబట్టి ఇంతకుముందే కరువుబత్యం ఫైల్ పై సంతకం పెట్టి ఇక్కడికి రావడం జరిగిందని సీఎం తెలిపారు. దీంతో కరతాల ధ్వనులతో ముఖ్యమంత్రి కీ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. కోటి రూపాయల ప్రమాద బీమాకు సంబంధించి త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి కరీంనగర్ అధ్యక్ష కార్యదర్శులు ఖాళీ చరణ్, డాక్టర్. అరవింద్ రెడ్డి. జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందుకూరి రవిబాబు.మామిడి రమేష్.సిరిసిల్ల అధ్యక్ష కార్యదర్శులు సమర్సేన్ జబీర్. పెద్దపెల్లి అధ్యక్షులు తూమ్ రవీందర్ పటేల్, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా పాల ఉత్పత్తిలో సుందరగిరి ప్రథమ స్థానం

### వరుసగా 12సంవత్సరాల రికార్డు పదిలం

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

సోమవారం రోజున కరీంనగర్ లో జరిగిన కరీంనగర్ డెయిరి సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ పాలకేంద్రం వరుసగా 12 సంవత్సరాల నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లా



పరిధిలో పాల ఉత్పత్తిలో ఈసారి కూడా సుందరగిరి డెయిరి ప్రథమ స్థానం లో మొదటి బహుమతి రావడం జరిగింది. ఈ బహుమతి రావడానికి సంస్థ పాడి రైతుల కృషి వలన ఈ బహుమతి రావడం జరిగిందని, ఇందులో భాగస్వామ్యం కలిగిన ప్రతి ఒక్కరికి చైర్మన్ పిట్టల తిరుపతి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ బహుమతిని సంస్థ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు డైరీ చైర్మన్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డైరెక్టర్లు గందే రమేష్, గందే శ్రీనివాస్, గండికోట చిన్న శ్రీనివాస్,బట్టు మల్లయ్య, శ్రీమూర్తి శ్రీనివాస్, పెసరి శ్రీనివాస్, పత్తేం రమేష్, గందే రాజు, ఎనగందుల శారద కేంద్రం కార్యదర్శి మేడబోయిన శ్రీనివాస్ సిబ్బంది వెంకటేష్, గంగరాజు, రాజు కుమార్ పాల్గొన్నారు

## యువతకు వివేకానందుడు స్ఫూర్తి..

### బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి.

**మానకొండూర్, ప్రభాతవార్త:**

నేటి యువత స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి అన్నారు. సోమవారం మానకొండూరు మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతిని



పురస్కరించుకొని మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కంది రాజిరెడ్డి మాట్లాడుతూ.. స్వామి వివేకానంద బోధనలు ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానందుడు బోధనలు యువత ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఏం.లక్ష్మణాచారి, సోన్నకుల శ్రీనివాస్, కే .ప్రభాకర్, పోచంపల్లి శ్రీనివాస్, ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ ,నందగిరి బలరాం, మాదాసు రమేష్, పులిచెర్ల మహేందర్, మాదాసు కుమార్ కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద సేవ పురస్కారం అందుకున్న సంతోష్

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:**

యైటింక్లయిన్ కాలనీ పట్టణంలోని కేకే నగర్ కు చెందిన ఉత్యం సంతోష్ స్వామి వివేకానంద సేవ పురస్కారం అందుకున్నారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలో గల రెయిన్బో హైస్కూల్లో రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. నేషనల్ యూత్ ప్రాజెక్టు జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న సంతోష్కు ఈ పురస్కారాన్ని అందజేశారు. ప్రముఖ న్యాయవాది బల్మూరి అమరేందర్రావు చేతుల మీదుగా ఆయన ఈ సేవ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నిఫా రాష్ట్ర కన్వీనర్ సంఘ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామ సర్పంచ్ అశోధ శ్రీనివాస్, వార్డు సభ్యులు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ను కలసి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి పత్రం సంపర్పించారు. గ్రామంలో రామాలయం పునరుద్ధరణకు, యాదవ సంఘం ప్రహరీ గోడ, బోర్ వెల్, మోటార్ మంజూరి ఇవ్వాలని, ఆరేల్లి వెంకటేష్ ఇంటి నుండి పశువుల ఆసుపత్రి వరకు మెయిన్ రోడ్డు వెంట డ్రెయిన్, సీసీ రోడ్డు నిర్మాణం కు నిధులు ఇవ్వాలని కోరారు. సర్పంచ్ ను సంజయ్ సన్మానించి అభినందనలు తెలిపారు. సర్పంచ్ అసోద శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ తోడెంగ కోమురయ్య, వార్డు సభ్యులు పాతకులు చొక్కయ్య, కిన్నెర భూమయ్య, జంకిటి వంశీకృష్ణ, అసోద రాజయ్య, నాంపెల్లి సత్తయ్య. బిజెపి నాయకులు కిన్నెర అనిల్ కుమార్, వెలుగు మధు తదితరులు పాల్గొన్నారు

## పశువుల పాకాకు ముగ్గుపోసిన సర్పంచ్

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండల కేంద్రంలోని ఓదెల గ్రామంలో ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా క్యాటిల్ (పశువుల పాక)షెడ్ నిర్మాణం కోసం 5 గురు లబ్ధిదారులు నిర్మించుకొని లబ్ధి పొందాలని సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ సోమవారం



పశువుల పాక షెడ్లకు ముగ్గులు పోశారు ఈ కార్యక్రమంలో ఓదెల సర్పంచ్ సతీష్, ఈసీ శ్వేత, టి ఏ జనార్ధన్ , గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రారెడ్డి, వార్డు సభ్యులు రాపెల్లి రాజయ్య, రాచర్ల అశోక్ తోపాటు గోపతి ప్రవీణ్, సమ్మయ్య , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు అనంతరం సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ ప్రజలు ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అలాగే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఓదెల మండల కేంద్రంలో శివాలయం దగ్గర 14 జనవరి 2026 బుధవారం ఉదయం నిర్వహించే సంక్రాంతి ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు గెలుచుకోవాలని అన్నారు.

## ఆర్.జి-1 ఏరియాలో టెండర్ల డ్రా వాహనాలు, మానవ వనరుల ఎంపిక పూర్తి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఆర్.జి-1 ఏరియా ప్రజా సంబంధాల విభాగం ఆధ్వర్యంలో సోమవారం కాన్ఫరెన్స్ హాల్లో టెండర్ల డ్రా కార్యక్రమం నిర్వహించారు. పర్చేజ్ విభాగం ఆధ్వర్యంలో అద్దె ప్రాతిపదికన వాహనాలను నడిపేందుకు యూనిట్ రేటు విధానం కింద ఈ ప్రక్రియ చేపట్టారు. సివిల్ విభాగంలో వినియోగానికి 5 సంవత్సరాల కాలానికి 10 టన్నుల సామర్థం గల నాన్-టిప్పర్ లారీ ఒకటి, ఓపెన్‌కాస్ట్ గనులు మరియు ఇతర విభాగాల అవసరాల కోసం ఐదు లారీలకు టెండర్ ద్వారా డ్రా తీశారు. అలాగే జీకే-11 ఇంక్లైన్‌లో మాన్‌పవర్ (అన్‌స్కిల్డ్) రోజుకు నలుగురు చొప్పున నియామకానికి కూడా డ్రా నిర్వహించారు. డ్రా పద్ధతిలో ఒక్కొక్క పనికి ఒక విజేతను ఎంపిక చేయడంతో పాటు, ముగ్గురు చొప్పున స్టాండ్‌బై బిడ్డర్లను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ టు జీఎం చంద్రశేఖర్, ఏజీఎం జితేందర్ సింగ్, డీజీఎం ఫైనాన్స్ యస్. ధనలక్ష్మి భాయి, డిప్యూటీ యస్.ఈ (పర్చేజ్) సురేష్ కుమార్‌తో పాటు పర్చేజ్ సిబ్బంది, కాంట్రాక్టర్లు, సెక్యూరిటీ సిబ్బంది, బిడ్డర్లు పాల్గొన్నారు.



# యువతలో క్రీడాస్ఫూర్తి నింపే దిశగా క్రీడాజ్యోతి ర్యాలీ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సెకండ్ ఎడిషన్ సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ పెద్దపల్లిలో ఘనంగా జరిగింది. పెద్దపల్లి జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్ ఆధ్వర్యంలో ర్యాలీని పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. క్రీడల ద్వారా యువతను సరైన దిశలో నడిపించడం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే సీఎం కప్ ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.ఈ క్రీడాజ్యోతి ర్యాలీ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రధాన రహదారి మీదుగా బస్టాండ్ వరకు కొనసాగి ప్రజల్లో క్రీడల పట్ల అవగాహన కల్పించింది. విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడల ప్రాధాన్యతను చాటిచెప్పారు.˜క్రీడలతో ఆరోగ్యం ఆరోగ్యంతో అభివృద్ధి అనే నినాదంతో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. సీఎం కప్ ద్వారా గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభావంతుల్కెలెన క్రీడాకారులను వెలికి తీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ మోలిక వసతులు కల్పిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, జెడ్పి సీఈవో కే నరేందర్, ఎసిపి గజ్జి కృష్ణ, బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ జె.రంగారెడ్డి, ఆర్టీఏ రంగారావు, పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ బర్ల అనిల్ కుమార్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రాజశేఖర్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, పేట అధ్యక్ష కార్యదర్శులు దాసరి రమేష్, సురేందర్, ఎస్జిఎఫ్ సెక్రెటరీ కనుకుంట్ల లక్ష్మణ్, సిటీ కేబుల్ సదానందం, ఏ ఎం ఓ పీఎం షేక్, కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు తోట శంకర్, బేస్ బాల్ అసోసియేషన్ వాసు,టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, ఇండియన్ ఖో ఖో క్రీడాకారుడు గెల్లు మధుకర్,వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్, షఫీ, కుమార్, వెంకటేష్, నక్క శ్రీనివాస్, శివ, సీనియర్ క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సీఎం కప్ పోటీలు యువతకు ఉత్సాహాన్ని నింపుతూ క్రీడల వైపు ఆకర్షించేలా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

## వివేకానంద స్ఫూర్తి పురస్కారం అందుకున్న గోపగోని



**కాల్వశ్రీరాంపూర్. ప్రభాతవా**

వివేకానంద జన్మదిన సందర్భంగా సోమవారం హైదరాబాదులోని త్యాగరాజ గాన సభలో శ్రీస్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కారం మండల మాజీ అధ్యక్షుడు గోపగోని సాయ గౌడ్ అందుకున్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ, గత 30 సంవత్సరాలుగా ప్రజలందరికీ ఎన్నో సేవలు అందించి నందుకుగాను, జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆది లీల ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గోపగోని సారయ్య గౌడ్ కు మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, వకులాభరణం కృష్ణమోహన్, మెజిస్ట్రేట్ టీ నర్సిరెడ్డి చేతులమీదుగా శ్రీ వివేకానంద స్ఫూర్తి పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా ఎల్లవేళలా ప్రజలకు ఎంతో సేవలు అందిస్తున్న గోపగోని సారయ్య గౌడ్ మరిన్ని గొప్ప గొప్ప పదవుల్లో ఉండాలని కోరుకుంటున్నామని అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షుడు కేసిరాజు రాంప్రసాద్, ఆ శాఖ తెలంగాణ విభాగం ప్రధాన కార్యదర్శి ఇప్పలపల్లి చంద్రహాస్, ఆది లీల ఫౌండేషన్ న్యూఢిల్లీ ఫౌండర్ చైర్మన్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

సంక్రాంతి సందర్భంగా రాఘవాపూర్ గ్రామంలో కెవిపిఎస్, ఈఎమ్ఆర్ ఓపెన్ ప్లాట్ వెంచర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ సోమవారం



నిర్వహించారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ తాడిచెట్టి చామంతి, ఎర్రబాటి వెంకటేశ్వరరావు హాజరై పోటీలను ప్రారంభించి, పరిశీలించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మోదుంపల్లి శ్రవణ్, తాడ్డిశెట్టి సారయ్య, కుమ్మరి నవీన్ తదితరులున్నారు.

# ఘనంగా ఐపీఎఫ్ జిల్లా కార్యవర్గ ఎన్నికలు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**





పెద్దపల్లి జిల్లా ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ ..జిల్లా కార్యవర్గ కమిటీ 2024-25 పదవీకాలం



ముగియడంతో, నూతన కార్యవర్గ కమిటీ (2026-27) ఏర్పాటుకు సోమవారం గోదావరిఖనిలోని గ్లోరియస్ మినిస్ట్రీస్‌లో ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా ఓటింగ్ విధానంలో జరిగాయి. ఎన్నికల ఫలితంగా అధ్యక్షునిగా పాస్టర్ ఎం. మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ పి. డిలైట్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా పాస్టర్ కె. దాస్, సంయుక్త కార్యదర్శిగా పాస్టర్ జె. ప్రహర్షి, కోశాధికారిగా పాస్టర్ ఈ. థామస్ ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ ఏ. రవి వర్మ, పాస్టర్ పి. ప్రసన్న కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను అక్కడి దైవజనులు, పాస్టర్లు, సంఘ పెద్దలు హృదయపూర్వకంగా అభినందించారు. వారి సేవలు ఫలప్రదంగా సాగాలని దేవుని ఆశీర్వాదాలు సమృద్ధి గా ఉండాలని ప్రార్థించారు. నూతన నాయకత్వంలో పాస్టర్స్ ఫెలోషిప్ మరింత బలోపేతమై, సంఘఐక్యత, సేవా కార్యక్రమాలు,సామాజిక బాధ్య తల నిర్వాహణలో ముందుండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆకలితో ఉన్నవారికి అన్నం..

# సేవతో నిండిన వార్షికోత్సవం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

5 ఇంక్లైన్ వాసి తులసి ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రాంతంలోని అన్నార్థులకు విస్తృతంగా భోజనం ఏర్పాటు





చేసి మానవీయ విలువలను చాటింది. తులసి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు జంజర్ల లావణ్య ఈ కార్యక్రమాన్ని స్వయంగా నిర్వహించారు. పేదలు, నిరాశ్రయులు ఆకలితో బాధపడకూడదన్న సేవా సంకల్పంతో ఫౌండేషన్‌ను స్థాపించామని లావణ్య తెలిపారు. మాటలకంటే సేవే ముఖ్యమని నమ్ముతూ, ప్రతి వార్షికోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు, స్వచ్ఛంద సేవకులు తులసి ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. సమాజంలో మానవత్వాన్ని నిలబెట్టే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని వారు ఆకాంక్షించారు.

# హుజూరాబాద్ వార్త



## యువతి ఆత్మహత్య.....

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా**

_దనపు వరకట్నపు వేధింపులతో పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య చేసుకోవడంతో మొట్లపల్లి గ్రామంలో విషాదం నెలకొంది మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పోగుల కావ్య ను గత రెండు సంవత్సరాల క్రితం పెద్దపెల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన గుండ శ్రావణ్ తో వివాహం జరిగింది వివాహ సమయంలో ఒప్పుకున్న 15 లక్షల రూపాయలు 10 తులాల బంగారం ఇచ్చినా కూడా అదనపు కట్నం కావాలని గత కొంతకాలంగా భర్త శ్రావణ్ తో పాటు అత్త ఆడపడుచు ఆడపడుచు భర్త వేధింపులకు గురి చేయడం వలనే నా బిడ్డ కావ్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని యువతి తండ్రి పోగుల రాజమల్లు రోధించాడు

## సర్పంచ్‌లకు సన్మానం

**రామగిరి, ప్రభాతవార్త:**

రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ మేకల మార్కెట్‌లో రత్నాపూర్



సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, పన్నూరు సర్పంచ్ చిందం మహేష్‌లను మేకల మార్కెట్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. మైసమ్మ దేవాలయంలో పూజరి శ్రీనివాసచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్‌లకు పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాంజనేయ మేకల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఒర్రె సురేష్, ఒర్రె సదయ్య, అల్వాల వెంకన్న, అల్వాల తిరుపతి, బత్తిని ఐలయ్య, బనుక అంజి, బత్తిని హరీష్, ఎండి.గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## మరణంలోనూ ఇద్దరు అంధులకు వెలుగులు

**రామగిరి, ప్రభాతవార్త:**

ామగిరి మండలం సెంటినరీకాలనీకి చెందిన బత్తుల వినయ్ కుమార్ అనారోగ్యంతో మరణించగా అతని నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేస్తూ మరో ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపారు. వినయ్ మరణంతో శోకంలో ఉన్నప్పటికీ తల్లి రాధమ్మ, అన్నయ్యలు శేఖర్, విద్యాసాగర్ అతని నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి ద్వారా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐ బ్యాంక్ టెక్నిషియన్ నేత్రాలను సేకరించి ఐ బ్యాంక్‌కు తరలించారు. వినయ్‌ని కోల్పోయిన విషాదంలోనూ, ఇతర కుటుంబాల్లో ఆనందం నింపాలన్న వారి మనోధైర్యం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. బత్తుల వినయ్ కుమార్ కుటుంబ సభ్యులను లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ప్రతినిధులు, సదాశయ ఫౌండేషన్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, వార్డు సభ్యురాలు రమ, కుటుంబ బంధుమిత్రులు పాల్గొని కుటుంబ సభ్యుల ధైర్యాన్ని, మానవతా భావాన్ని కొనియాడారు.



# సంక్రాంతికి ఊర్లకు వెళ్తే... జర భద్రం

## పోలీసుల సూచనలు తప్పక పాటించండి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

సంక్రాంతికి ఊర్లకు వెళ్తే పోలీసుల సూచనలు పాటించాలని గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి సూచించారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని, లేదంటే ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని, బీరువా తాళాలను ఇంట్లో ఇతరులకు అందుబాటులో ఉంచరాదని, తమతో పాటే తీసుకెళ్లాలన్నారు. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోవడం మంచిదని, తాళం వేసి ఊరికి



వెళ్లాల్సి వస్తే తప్పనిసరి పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇస్తే వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామని, వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలని, ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా వీల్స్ లాక్‌తో, 7చెన్స్‌తో పోల్స్, చెట్లకు లాక్ వెయ్యడం మంచిదన్నారు. నమ్మకమైన వ్యక్తులను, వారి మొబైల్ నంబర్స్, ఆధార్ కార్డు డీటెయిల్స్ వారి గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వాచ్ మెన్, సెక్యూరిటీ గార్డ్, సర్వెంట్‌గా పనిలో నియమించుకోవాలన్నారు. ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవలన్నారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలని, ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టన్ వేయాలని, ఇంటిముందు, ఇంట్లో ఏదో ఒక గదిలో 7లైట్ వేసి ఉంచాలన్నారు. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలని, ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమా కానివ్వకుండా చూడాలని, వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. కాలనీల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్‌కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని, లేకపోతే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు.

# వివేకానందుని ఆలోచనలు యువత జీవితానికి మార్గదర్శకం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

యువత దేశ భవిష్యత్తు అని, స్వామి వివేకానందుని ఆలోచనలు యువత జీవితానికి మార్గదర్శకమని బిజెపి రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి అన్నారు. స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని హిందూ వాహిని ఆధ్వర్యంలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ కాలనీ నుండి మేడిపల్లి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, స్వామి వివేకానంద ఆశయాలు, ఆదర్శ మార్గంలో నడవాలని పిలుపునిస్తూ ఈ ర్యాలీ కొనసాగింది. ర్యాలీ అనంతరం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి అలంకరించారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ సమాజంలో మంచి మార్పు రావాలంటే యువత సక్రమ మార్గంలో నడవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని స్టేట్ ప్రెసిడెంట్ కాంతాల సంతోష్, మంతిని శివ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోలివాడ శ్రీకాంత్ కార్యకర్తలు చందనగిరి శివ, ఈదునూరి



వెంకటేష్, అరెందల రవీందర్, మీసాల సాయి, వర్షిత్, కుమ్మరి సురేష్, మహేష్, బిజెపి నాయకులు సొమారపు అరుణ్ లావణ్య, మిట్టపల్లి సతీష్ కుమార్, సిలివేరి అంజి, ఈదునూరి చిరంజీవి, లంక వినోద్, ఈదునూరి శ్రీకాంత్, మిట్టపల్లి రవి, అడ్లూరి నవీన్, బాధవత్ రాహుల్, కుమార్, ఈదునూరి శ్రీకాంత్, హరికృష్ణ, రేగొండ సంతోష్, గాండ్ల శివకుమార్, పల్లికొండ శ్రీకాంత్, సంపత్, కేశవ్, మందపల్లి శ్రీకాంత్, తోట రవి, పశుల సందీప్ తదితరులున్నారు.

## స్వామి వివేకానందున్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



జూలపల్లి, ప్రభాతవార్త:

పెద్దాపూర్ గ్రామంలో సోమవారం స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, స్థానిక వార్డు సభ్యులు తీగల అశోక్ మాట్లాడుతూ భారత దేశ సంస్కృతిని వేదాలను యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన మొదటి వ్యక్తి స్వామి వివేకానందుడు అని ఉక్కు నరాలు కండరాలు కలిగిన యువకులను నాకు అప్పగిస్తే దేశ స్వాతంత్ర్యన్నే కాకుండా దేశ స్థితి గతులను కూడా మార్చేస్తాను అని చెప్పి అదే కోణంలో పోరాడిన దీరుడు వివేకానందుడు అని యువతను ఎన్నో రకాలుగా ప్రభావితం చేసి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనే ల చేసిన మహనీయుడు అని అందుకే జన్మదినన్ని భారత ప్రభుత్వం జాతీయ యువజన దినంగా నిర్వహిస్తుందని నేటి యువత వివేకా నందున్ని ఆశయాలకు అనుగుణంగా నడిచి దేశం ఇంకా ముందుకు సాగడానికి తోడ్పాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సంకెండ్ల నర్సయ్య, కొక్కుల భద్రయ్య, వొదనాలా శేఖర్, పెసరు రాజు, పెసరు అంజయ్య, చిప్ప వెంకటేశం, నేరెళ్ల శ్రీనివాస్, మల్కాపురం శ్రీనివాస్, సింగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట, కోడిపందాలపై పటిష్ట నిఘా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పేకాట, కోడి పందాలు, ఇతర చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించడంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన కీలక ప్రదేశాలలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కమిషనరేట్ సరిహద్దు జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్‌లతో సమన్వయం ఏర్పాటు చేసి సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేకాట, కోడిపందాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.



# పెద్దపల్లి వార్త

## సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా కోదాటి

సుల్తానాబాద్, ప్రభాతవార్త



సుల్తానాబాద్ మండల సర్పంచుల ఫోరం మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని అల్లిపూర్ గ్రామ సర్పంచ్ కోదాటి సాయికిరణ్ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో భారీ మెజార్టీతో విజయం సాధించారు. యువ నాయకుడు, సామాజికవేత్త కోదాటి సాయి కిరణ్ కు మండల సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నియామకం పట్ల పలువురు హర్ష వ్యక్తం చేశారు.

## యువతకు మార్గదర్శకుడు స్వామి వివేకానంద



సుల్తానాబాద్, ప్రభాతవార్త

స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోనీ ఆయన విగ్రహానికి పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరామరావు పూలమాలవేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన బోధనలతో భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శ ప్రాయుడని అన్నారు. దేశ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పి యువతను మేల్కొల్పిన దార్శనికుడు వివేకానందుడు అని కొనియాడారు. ఆయన జీవిత గాథను ప్రతి ఒక్క భారతీయుడు, ముఖ్యంగా యువకులు చదవాలని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కమిటీ అధ్యక్షుడు సామల హరికృష్ణ, సామల రాజేంద్రప్రసాద్, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య, పన్నాల రాములు, ఊట్ల వరప్రసాద్, గజభింకార్ శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రేమ్ చందర్ రాజీనామా

సుల్తానాబాద్, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ పురం ప్రేమ్ చందర్రావు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో 20 ఏళ్లు కాంగ్రెస్ పార్టీలో గతంలో పనిచేశానని, స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ ఉద్యమ పరిణామాలతో టీఆర్ఎస్ పార్టీలో చేరి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విజయానికి రెండుసార్లు అహర్నిశలు పనిచేసి, మళ్లీ కాంగ్రెస్ పార్టీ సొంతగూటికి వచ్చి పది నెలలు గడుస్తున్నదని అన్నారు. వ్యక్తిగత కారణాలతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు.

## ఘనంగా వివేకానందునీ జయంతి వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త

స్వామి వివేకానందుని జయంతిని పురస్కరించుకొని మండలంలోని కదంబాపూర్ గ్రామంలో వివేకానందుని విగ్రహానికి సర్పంచ్ కర్రె గట్టయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివేకానందుడు భారతదేశానికి చేసిన సందేశాలను యువతకు వేసిన బాటలను సర్పంచ్ గట్టయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రగట్టయ్య, ఉపసర్పంచ్ షేక్ వలి, పంచాయతీ కార్యదర్శి , వార్డు సభ్యులు మాజీ ఉపసర్ప శ్రీనివాసరావు, ప్రముఖులు పాల్గొన్నారు

# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు గంగాధర

## ఎస్సై వంశీకృష్ణ

గంగాధర,ప్రభాత వార్త :

సంక్రాంతి వేళ నిషేధిత చైనా మాంజా ప్రమాదకరమని దానిని విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు తప్పవని గంగాధర ఎస్సై వంశీకృష్ణ హెచ్చరించారు పండుగ వేళ నిషేధిత చైనా మాంజా విక్రయాలు నిలువ వినియోగంపై గంగాధర ఎస్సై కఠిన ఆంక్షలు విధించారు ఈ సందర్భంగా ఎస్ఐ వంశీకృష్ణ మాట్లాడుతూ... పర్యావరణానికి ప్రాణాలకు ముప్పుగా మారిన చైనా మంజా పూర్తిస్థాయిలో నిషేధం అమల్లో ఉందని స్పష్టం చేశారు.పక్షులకు నైలాన్ దారం వల్ల ప్రమాదాలు ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడుతున్నారని చెప్పారు ముఖ్యంగా పక్షులు మానవ జీవాల ప్రాణాలకు ఇది పెనుముప్పుగా మారిందన్నారు మండల వ్యాప్తంగా చైనా మాంజా అమ్మకాలను అరికట్టడానికి ప్రత్యేక నిగా ఉంచినట్లు తెలిపారు. షాపులు గోదాముల నిరంతరం తనిఖీ చేస్తున్నట్లు



నిబంధనలను అతిక్రమించి చైనా మాంజాను తయారుచేసిన విక్రయించిన వారిపై చట్టపరంగా కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని ఎస్సై వంశీకృష్ణ హెచ్చరించారు. పతంగి ఎగరేసేందుకు కేవలం సాధారణ కాటన్ దారాలు మాత్రమే వాడాలని విద్యుత్ లైన్లో దగ్గర రద్దీగా ఉండే రోడ్లు జన సమూహం ఉన్న ప్రాంతాల్లో పతంగులు ఎగురవే యొద్దని సూచించారు.ఎవరైనా చైనా మాంజను విక్రయిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు. సంక్రాంతి పండుగను ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సురక్షి తంగా జరుపుకోవాలని గంగాధర ఎస్సై వంశీకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## ఘనంగా జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

చొప్పదండి ప్రభాతవార్త,



జిల్లా రవాణాశాఖ డి.టి.సి పెద్ద పల్లి పురుషోత్తం ఆదేశాల మేరకు డి.టి.ఓ శ్రీకాంత్ చక్ర వర్తి ప్రత్యక్ష పర్యవేక్షణ లో చొప్పదండి యన్.టి.ఆర్ చౌరస్తా లో ఆటో డ్రైవర్ల కు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.డ్రైవర్ల ను ఉద్దేశించి డి.టి.ఓ శ్రీకాంత్ చక్ర వర్తి మాట్లాడుతూ 2025 వ సంవత్సరం లో కరీం నగర్ జిల్లా లో 765 రోడ్డు ప్రమాదాలు జరిగినవని,ఆ ప్రమాదాల లో 180 మంది మరణించగా,చొప్ప దండి లో 31 రోడ్డు ప్రమాదాలు జరిగి అందులో 10 మంది ప్రాణాలు కోల్పోయినారని ,ఇవి ప్రభుత్వ నేర గణాంకాలు తెలియ చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ లెక్కల లోనికి రాని ప్రమాదాలు కూడ ఉండవచ్చని అభిప్రాయ పడ్డారు. ఆటో ప్రమాదాలు జరుగకుండా ఉండాలంటే ఆటో సీటింగ్ కెపాసిటీ మేరకే ప్రయాణీకుల ను అనుమతించాలని ,ఎప్పటికప్పుడు ఫిట్ నెస్, ఆర్.సి.రెన్యూ వల్, ,డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్, భీమా, పొల్యూషన్ చేయించుకోవాలని, అదే విధం గా డ్రైవర్లు మద్యం సేవించి ,మొబైల్ లో మాట్లాడుతూ వాహనాల ను నడపరాదని డ్రైవర్ల కు హితవు పలికారు. యమ్.వి.ఐ రవికుమార్ ,రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కో ఆర్డి నేటర్ డాక్టర్ నీలం సంపత్ లు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాల ను పాటిస్తూ భద్రత తో కూడిన ప్రయాణాల ను కొనసాగించాలన్నారు. రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించిన ఈ కార్య క్రమం లో ఏ.యస్ .ఐ ఫసియొద్దీన్ తో పాటు, పోలీస్ సిబ్బంది , రవాణాశాఖ సిబ్బంది తో పాటు 150 మంది డ్రైవర్ల తో పాటు పెద్ద సంఖ్య లో హాజరైనారు.

## అర్నకొండలో గ్రామసబ

చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో గ్రామ సర్పంచ్ వడ్లూరి లక్షి శ్రీ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు ఈ గ్రామ సభలో గ్రామ సభకు అనుబంధంగా ఉన్న శాఖల వారు తమ నివేదికలను చదివి వినిపించారు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరైనారు ఉపసర్పంచ్ జక్కుల అనిల్ కుమార్ గ్రామ కార్యదర్శి మునిగాల సాయికృష్ణ పలువు గ్రామస్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ అల్లూరి లక్షి శ్రీ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు



## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలో వివేకానంద యూత్ క్లబ్ అద్యక్షులు కస్తూరి వెంకటేశం అద్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి గా మార్కెట్ కమిటి చైర్మన్ కొత్తూరి మహేష్ మున్సిపల్ మాజీవైస్ చేర్మేన్ ఇప్పనపల్లి విజయలక్షి శ్రీ సాంబయ్య, మాజీ కౌన్సిలర్స్ పెరుమండ్ల గంగయ్య, నలుమాచు రామక్రిష్ణ, మహేశుని మల్లేశం,దండె క్రిష్ణ, రాజన్నల రాజు, ముద్దం తిరుపతి, చిల్ల బీజేపీ పట్టణ అద్యక్షులు శ్రావణ్ కుమార్, కాంగ్రేస్ పట్టణ అద్యక్షులు నిజానపురం చందూ, ఎలిగేటి దామోదర్, క్లబ్ కోశాధికారి సిరిపురం తిరుపతి, క్లబ్ సభ్యులు తాటిపెల్లి అంజయ్య, దూస రాము, మావురపు నాగయ్య, గోవులకొండ అంజనేయులు,దండె శ్రీనివాస్, వొడ్నాల తిరుపతి, గుండ్ల శంకర్, పబ్బతి రవి, తదితరులు పాల్గొన్నారు.

## యువజన సంఘాలకి కీడా సామగ్రి పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



వివేకానంద జయంతి సందర్భంగా కరీంనగర్ లోని కళాభారతి లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదిగా చొప్పదండి మండల్ లోని యువజన సంఘాలకు క్రీడా సామగ్రి అందజేశారు. డి వై ఓ రాంబాబు చల్లా అనూష్,జాగిరి సాయిగణేష్, సంగ నరేష్,తడూరి శివకృష్ణ,అనుకారి సాయికృష్ణ, కోటేష్, రాజేంద్ర,ఆకాష్ జిట్టా కుమార్ పాల్గొన్నారు

## ఘనంగా గోదా రంగనాథ కళ్యాణ మహోత్సవ వేడుకలు

రామడుగు ప్రభాతవార్త,



మండల పరిధిలోని కిష్టం పల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వ ర దేవాలయంలో శ్రీ గోదా రంగనాథ కళ్యాణ మహోత్స వాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ప్రధాన అర్చకులు కూర్మాచలం శ్రీనివాసచార్యులు బైరి శ్రీకరాచార్యుల మంత్రచారణ మధ్య కల్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు గ్రామంలోని భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో రామాలయ ప్రధాన అర్చకులు కూర్మాచలం రత్నాకరాచార్యులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు

# చొప్పదండి వార్త




## కొండగట్టు అంజన్న దర్శించుకున్న వడ్డేపల్లి

రామచందర్ మల్యాల/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని సోమవారం జాతీయ షెడ్యూలు కులాల కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ సందర్శించారు, ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు ఆలయ సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు, కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు,

## శివ నాగ దేవతాలయంలో బిల్వార్చన

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని మ్యాడం పల్లి గ్రామంలో వెలసిన శ్రీ వరప్రసాద శివ నాగ దేవతాలయంలో సోమవారం శ్రీ స్వామివారికి లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఆలయ వ్యవస్థాపకులు అర్చకులు ఏదులాపురం భూపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వామి వారికి లక్ష బిల్వపత్రాలతో అర్చన ఘనంగా నిర్వహించారు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు,

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

మల్యాల/ ప్రభాతవార్త



జాతీయ యువజన దినోత్సవం సందర్భం గా యువతకి స్ఫూర్తిదాత స్వామి వివేకనంద 164 వ జయంతి ని సోమవారం మల్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బ్లాక్ చౌరస్తా వద్దగల స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, మల్యాల సర్పంచ్ బోట్ల జయ ప్రసాద్, ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ , యువజన సంఘాల ప్రతినిధి సాగర రావు, మ్యాక లక్ష్మణ్, పోతరాజు శ్రీనివాస్, దొంతర వేణి శేఖర్, ఇమామ్, మల్లేశం, హరినాథ్ తోపాటు పలువురు యువజన సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ

**కోనరావుపేట రూరల్ ప్రభాత వార్త;**

శ్రీ గోదా రంగనాథ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కోనరావుపేట మండలం కొండాపూర్ లో శ్రీ గోదా రంగనాథ స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం వేదమంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వామివారి కృపతో ప్రజలంతా పాడిపంటలతో సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని వేడుకున్నారు. ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.



అనంతరం కనగర్తి గ్రామంలో యంగ్ పవర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలన్నారు. క్రీడలతోనే శారీరక , మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ముగ్గుల పోటీలు

**కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముందస్తుగా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో పాలకవర్గం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందన లభించింది. మహిళలు వేసిన రంగు రంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ



కార్యక్రమంలో సర్పంచ్ జలగం అరవింద్, ఉపసర్పంచ్ బాబు, వార్డు సభ్యులు గ్రామస్తులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానంద చెప్పిన మార్గంలో నడవాలి

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త;**

యువత స్వామి వివేకానంద చెప్పిన సన్మార్గంలో నడవాలని కొలనూరు సర్పంచ్ జలగం అరవింద్ రావు అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం కొలనూరులో జిపి పాలకవర్గం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. యువత అను శక్తి కంటే బలమైనదని, యువజన చైతన్యమే లక్ష్యంగా యువత దేశ అభివృద్ధికి పాటుపడేలా భారతీయ సంస్కృతిని సాంప్రదాయాలను దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని చేసిన సేవలను కొనియాడారు. యువత స్వామి వివేకానంద చెప్పిన సూక్తులను తప్పకుండా పాటించి ప్రపంచ స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిట్ల బాబు, పాలకవర్గ సభ్యులు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శీతకాల తైక్వాండో శిక్షణ తరగతులు



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని కనగర్తి గ్రామంలో శీతాకాలం టైక్వాండో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి మంగళగిరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శీతాకాలంలో ఉచితంగా తైక్వాండో తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో బాలికలకు ఆపదలో నుంచి బయటపడే మెలకువలను, శారీరక దృఢత్వం మానసిక ధైర్యం తోపాటు క్రమశిక్షణ నేర్పించడం జరుగుతుందన్నారు. ఉచితంగా నిర్వహించే ఈ తరగతులకు బాలికలను పంపించి తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ తరగతులకు కరీంనగర్ తైక్వాండో జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, మాస్టర్ రమ్య లు విచ్చేసి బాలికలకు ప్రత్యేకంగా శిక్షణను అందించారు. శిక్షణ తరగతులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శించి బాలికలను అభినందించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**ప్రభాతవార్త కో నరావుపేట**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కొనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కేవిపిఎల్ మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మద్యపానానికి జల్సాలకు గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రులకు పేరు తెచ్చే వారిగా ఎదగాలని యువత విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సర్పంచులు నరేష్ నాయక్, వెంకటేష్ గౌడ్, పసుల పోషయ్య, అప్పల నాగభూషణం, యూత్ అధ్యక్షులు శివతేజరావు, మోత్కు మోహన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పాడే మోసిన కూతుళ్లు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

కడు పేదరికంలో పుట్టి తమను అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేసిన కన్నతండ్రి ఆకాల మరణం పొందడంతో కూతుళ్లు కన్నీపర్వంతమయ్యారు. తండ్రి రుణం కొంతైనా తీర్చుకుందామని కూతురే కొడుకై తన తండ్రికి చితికి నిప్పు పెట్టి బోరున విలపించిన ఘటన కోనరావుపేట మండలంలోని సుద్దాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన ఎగదండి బాబు (56) అనే వ్యక్తి గుంట భూమి లేక గత కొన్నేళ్లుగా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజు వారిగా వచ్చిన దినసరి కూలీతోనే కుటుంబాన్ని ఎల్లదీస్తున్నాడు. ఈక్రమంలో ఆదివారం రోజున ఆటో కిరాయి వెళ్లి వచ్చాడు. కానీ సోమవారం తెల్లవారు జామున నిద్ర లేచి కాలకృత్యాలు తీర్చుకోవాడానికై వెళ్లగా ఒక్కసారిగా అక్కక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే సిరిసిల్ల ఏరియా దవాఖనకు తరలించారు. గమనించి వైద్యులు గుండెపోటుతో మృతిచెందాడని తెల్చిచెప్పడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య నర్సయ్య, నలుగురు కూతుళ్లు మమత, స్వప్న, శ్వేత, సాహిత్య ఉండగా ఇద్దరి కూతుళ్లకు వివాహమైంది. ఇంటి పెద్ద దిక్కు ఉన్నట్టుండి మృతిచెందగా ఆ కుటుంబంలో విషాదం నెలకొనగా, కూతుళ్లే తండ్రి పాడేను మోయడంతో పాటు చిన్న కూతురు సాహిత్య తండ్రి చితికి నిప్పుపెట్టింది. తండ్రికి చితికి నిప్పుపెట్టిన కూతుళ్లను చూసి గ్రామస్తులు సైతం కంటతడి పెట్టారు. పేద కుటుంబానికి చెందిన బాబు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ కుంటెల్లి నాగరాజు ఆటో కార్మికులు, గ్రామస్తులు కోరుతున్నారు

## శ్రీ గోదాదేవి రంగనాథస్వామి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

**వేములవాడ రూరల్,**

సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో శ్రీ గోదాదేవి గోదారంగనాథస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ మేరకు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య తిరుపతి, టెంపుల్ చైర్మన్ గంగరాజు సంపేట, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## మల్యాల గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

**చందుర్తి ప్రభాతవార్త చందుర్తి**

మండలం మల్యాల గ్రామ అభివృద్ధి కమిటీ ( వీడిసి) చైర్మన్ గా తొగరి గంగాధర్ ఎన్నికయ్యారు, సోమవారం జరిగిన ఎన్నికల్లో చైర్మన్ గా గంగాధర్, వైస్ చైర్మన్ బుర్రి శంకరయ్య. !!జనరల్ సెక్రటరీ గా సిదార్ల రాములు, !!కోశాధికారిగా ఎంజాల నరేష్, !!అధికార ప్రతినిధి లక్కో బాబు, లీగల్ అడ్వైజర్ గా బోదాసు రమేష్ !!మానిటర్ గా చింతం రాజేశం, డైరెక్టర్ లు గా. అల్లం మల్లేశం, చింతం గణేష్, పోతరాజు గంగాధర్, గుర్రం గంగాధర్, నేదూరి శంకర్, ముత్యాల నరేష్, పానుగంటి శ్రీనివాస్, లింగంపెల్లి మధుసూధన్ లు ఎన్నిక అయ్యారు, అడ్వకేట్ సంటి సుజవన్ నేతృత్వంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక జరిగింది. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మల్యాల గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని తెలిపారు.

## నేడు గోదా రంగనాథ స్వామి కళ్యాణం

**చందుర్తి ప్రభాతవార్త**

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహల్లాద పర్వతంపై వెలసిన శ్రీ లక్ష్మీ ్మ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులు తెలిపారు, ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, తిరుప్పావై ప్రవచనాలు వినిపిస్తున్నారు, ధనుర్మాసం ముగింపు సందర్భంగా ఆలయంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణాన్ని ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, ఈ కల్యాణ వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని అర్చకులు శ్రీకాంత చార్యులు కోరారు. గోదా రంగనాథ స్వామి కళ్యాణ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అర్చకులు తెలిపారు.

## మల్యాలలో వివేకానంద జయంతి వేడుకలు

**చందుర్తి ప్రభాతవార్త**

ప్రపంచానికి జ్ఞాన యోగాన్ని మార్గదర్శనం చేసిన మహామనిషి భారతమాత, భరతజాతి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేసిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద జయంతిని చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ... అఖండ భారత ఆధ్యాత్మిక పరంపరకు ప్రతినిధిగా అవతరించిన మహనీయుడు విశ్వనాథ్ దత్త భువనేశ్వరి దేవి దంపతుల కుమారుడైన స్వామి వివేకానందుడని కొనియాడారు. జయంతిని పురస్కరించుకొని సేవా సమితి సభ్యులు నూతనంగా ఎన్నికైన గ్రామ పాలక వర్గాన్ని స్కూల్ లెవెల్ అంతర్జాతీయ స్థాయి క్రికెట్ కు ఎంపికైన బండపల్లి శివ సుధాన్వి, వివిధ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థిని రిషిక, పులి కీర్తన లను ఘనంగా సన్మానించారు,

## నర్సింగాపూర్ వాసికి డాక్టరేట్ అభినందించిన గ్రామ సర్పంచ్ మల్లిక్

**చందుర్తి ప్రభాతవార్త**

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సూత్రపు శ్రీనివాస్ డాక్టరేట్ అందుకున్నారు, పంజాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ ఈ నెల 9 జరిగిన 12 వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ ను యూనివర్సిటీ ఛాన్సలర్ అశోక్ మిట్టల్ చేతుల మీదుగా శ్రీనివాస్ అందుకున్నారు, ప్రొఫెసర్ డా. రష్మి సక్సేనా, డా. పిల్లి గోవిందయ్య పర్యవేక్షణలో ఎక్స్‌ట్రాక్షన్, ఫార్మాస్యూటికల్ !! ఫార్మకో ఇన్‌ఫార్మాటిక్స్ ఎవల్యూషన్ అఫ్ ఆక్టివ్ కాన్స్టిట్యూయెంట్స్ అఫ్ దలుబెర్గియా లాటిఫోలియా అస్ యాంటీ డయాబెటిక్ ఏజెంట్స్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ డిగ్రీ సాధించారు, డాక్టరేట్ అందుకున్న శ్రీనివాస్‌ను గ్రామ సర్పంచ్ మరాఠి మల్లిక్, ఉపసర్పంచ్ పూదూరి జీవన్ రెడ్డి, మాజీ ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, డాక్టర్ తిరుపతి, గుర్రం శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# ప్రజల అభీష్ట మేరకే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది

### మంథని పట్టణం అభివృద్ధిలో మార్పు తీసుకు వస్తాం
### ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త;

మంథని నియోజకవర్గ ప్రజల అభీష్టమేరకే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ప్రభుత్వం తీసుకునే నిర్ణయం అందరికీ హర్షనీయంగా ఉంటుందని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంథని పట్టణంలో రూ. 50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో జిల్లాల డివిజన్ల పునర్వ్యవస్థీకరణ చేపట్టుతున్న నేపథ్యంలో మంథని నియోజకవర్గం ప్రజల అభీష్ట మేరకే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందరికీ ఆమోద యోగ్యమయ్యే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధిలో మంథని పట్టణం దూసుకెళుతుందని



రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం వచ్చిన తొలి రోజుల్లోనే రూ.30 కోట్లతో మంథని పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం పట్టణంలోని అన్ని కులాల వారికి కమ్యూనిటీ హాల్స్ తో పాటు గంగాపూరీ నుండి బోయన్ పేటకు వెళ్ళటానికి ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలు ఎదురుచూస్తున్న వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా బస్సు షెల్టర్స్ , రోడ్ల నిర్మాణ కోసం దాదాపు రూ.50 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మంథని ప్రాంతానికి త్వరలో మరిన్ని నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. రోడ్ల నిర్మాణాలు ,వంతెన నిర్మాణాలు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఆర్డీవో సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కు వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంద్రు రమ, మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, శశి భూషణ్ కాచే, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మంథని వార్త

## సమాజాభివృద్ధి అభివృద్ధికి కుల సంఘాల పాత్ర కీలకం

### పెరిక సంఘం మండల అధ్యక్షునికి సన్మానం

మంథని, ప్రభాతవార్త:





సమాజాభివృద్ధి అభివృద్ధికి కుల సంఘాలు పాత్ర కీలకమని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఇటీవల పెరిక (పురగిరి క్షత్రియ) కుల సంఘం ముత్తారం మండల అధ్యక్షునిగా నియమిత్కులెన అక్కల నారాయణను మంథనిలో సోమవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. పెరిక కుల సంఘం అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అన్నారు. ముత్తారం మండలంలో పెరిక కుల సంఘానికి సంబంధించి కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రిని పెరిక సంఘం ముత్తారం మండల అధ్యక్షుడు అక్కల నారాయణ కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవిందుల సదానందం (ఆనంద్), మంథని మండల అధ్యక్షుడు తమ్మిశెట్టి రమేష్, దుండె రాజేందర్, కానిగంటి సతీష్ తదితరులున్నారు.

### పెరిక కుల కుంఘం నాయకులకు మంత్రి సన్మానం

ఇటీవల పెరిక (పురగిరి క్షత్రియ) కుల సంఘం జిల్లా అధ్యక్షుని నియమిత్కులెన గోవిందుల సదానందం (ఆనంద్), ముత్తారం మండల అధ్యక్షునిగా నియమిత్కులెన అక్కల నారాయణను రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంథనిలో సోమవారం ఘనంగా సన్మానించారు. వారికి శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో పెరిక కుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు కృషి చేయాలని మంత్రికి వారు వినతి పత్రాన్ని అందజేసి కోరారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘంమండల అధ్యక్షుడుతమ్మిశెట్టి రమేష్, దుండె రాజేందర్, కానిగంటి సతీష్ తదితరులున్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

మంథని రూరల్ ప్రభాతవార్త;



మంథని మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన ఎల్లవేన పర్వతాలు యాదవ్(54) సోమవారం గ్రామ శివారులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పర్వతాలు యాదవ్ అనారోగ్యంతో అప్పులు చేసి అప్పుల బాధ భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధి హామీ అవకతవకలపై విచారణ జరపండి

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని పోతారంలో ఉపాధి హామీ పనుల్లో అవతవకలు జరిగాయని గ్రామానికి చెందిన ఇట్టం గట్టయ్య ఆరోపించారు. దీనిపై విచారణ జరపించాలని పెద్దపల్లి కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఆయన ఫిర్యాదు చేశారు. ఉపాధి హామీ పనికి హాజరు కాని వ్యక్తుల పేర్లను హాజరైనట్లుగా చూపించి వారి పేర్లతో డబ్బులను వసూలు చేసినట్లుగా అదనపు కలెక్టర్‌కు వివరించారు. 2019 వ సంవత్సరం నుంచి 2024 వ సంవత్సరం వరకు జరిగిన ఉపాధి హామీ పనుల్లో ప్రభుత్వ సొమ్మును దోచుకున్నారని, వెంటనే విచారణ ప్రారంభించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ముత్తారంలో క్రీడా జ్యోతి ర్యాలీ



ఋత్తారం, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సెకండ్ ఎడిషనల్ సిఎం కప్ పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా ముత్తారం మండలంలో సోమవారం క్రీడా జ్యోతి ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సురేష్, ఎంఇఓ హరిప్రసాద్ మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని నింపే దిశలో సెకండ్ ఎడిషనల్ సిఎం కప్ పోటీలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## ప్రజల సమస్యలను వెలికి తీయటంలో “వార్త“ ప్రత్యేక కృషి

### వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు



మంథని ప్రభాతవార్త;

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న “వార్త“ జాతీయ తెలుగు దినపత్రిక చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంథని పట్టణంలో ఆయన వార్త 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త దినపత్రిక గత 30 సంవత్సరాల నుండి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ అనేక మానవీయ కథనాలను ప్రచురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రింట్ మీడియా నుండి డిజిటల్ రంగంలోకి సైతం అడుగుపెట్టి “వార్త“ తన సత్తా చాటుతుందని అన్నారు. రాబోయే కాలంలో మరింత ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో పాటు ప్రజల పక్షాన ఉంటూ వార్తలు ప్రచురించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్సి ఇన్చార్జ్ మల్లేష్, మంథని ఆర్ సి ఇంచార్జ్ కొమురోజు చంద్రమోహన్, ముత్తారం రిపోర్టర్ ఆకల నారాయణ, రూరల్ రిపోర్టర్ గువ్వల రమేష్ తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘానికి కమ్యూనిటీ హాల్ కేటాయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

మంథని ప్రభాతవార్త;



వ ం ం ద : ̸ ని పట్టణంలోని స్వర్ణకార సంఘానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలంతో పాటు రూ.20 లక్షల ర ా పా య ం ల న ం కేటాయించిన రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు స్వర్ణకార సంఘం పక్షాన సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు అడిగిన వెంటనే కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించి నిధులు కేటాయించిన పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం పక్షాన మంత్రి శ్రీధర్ బాబు సంఘం అధ్యక్షులు విజయ్ కుమార్, నాయకులు వంగల తిరుమలేష్, పూసాల బాలాజీ, సిరికొండ నాగన్న, కొమురోజు వేణు, కందుకూరి రామ్మూర్తి, కొండపర్తి వైకుంఠం, దశరథం, దేవరకొండ నాగేష్, బోగోజు రమేష్, కట్ట శ్రీనివాస్ తో పాటు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలకు ఓటర్ల తుది జాబితా విడుదల



మంథని ప్రభాతవార్త;

రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం మంథని మున్సిపల్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం మేరకు సోమవారం ఓటర్ల దూది జాబితాను కమిషనర్ ఎన్. మనోహర్ విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నిక సంఘం ప్రచురించిన షెడ్యూల్ అనుసారం, మంథని పురపాలక సంఘం ఎన్నికలు 2026 కోసం తుది ఓటర్ జాబిత ను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. మంథని మున్సిపాలిటీలో 13 వార్డులకు గాను మొత్తం ఓటర్లు 14,402 కాగా వీటిలో పురుషులు 6949 , స్త్రీలు 7452 ఇతరులు 1 ఉన్నారని ఆయన తెలిపారు.

# నందగిరి లో ఉచిత పశు వైద్య శిబిరం

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని నందగిరి గ్రామంలో పశు సంవర్ధ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, గ్రామ సర్పంచ్ ధనియాల రజిత సురేష్ సోమవారం ప్రారంభించారు. ఉచిత పశు వైద్య శిబిరంలో పశువులకు చికిత్స చేశారు. పశు వైద్యాధికారి హేమలత మాట్లాడుతూ పాడి రైతులు పశు సంతతిని పెంచుకోవడం కోసం పశువులకు గర్భ కోసం వ్యాధి చికిత్స చేయించాలన్నారు. జగిత్యాల జిల్లా పశు గణనాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ నర్సయ్య మాట్లాడుతూ శీతాకాలంలో పశువులు ఎదకు వస్తాయని, ఎదుకు రాని పశువులకు గర్భకోశ చికిత్స చేయించుకోవాలని ,డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలన్నారు. పశువులకు కృత్తిమ గర్భ ధారణ వలన మేలు జాతి దూడలు వస్తాయన్నారు.



ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తౌటు శేఖర్, గ్రామ పాలకవర్గ సభ్యులు, పశు రైతులు, వైద్య సిబ్బంది ఓఎస్ వినీత్, గోపాల మిత్రులు జానీ భాష , శంకరయ్య, తిరుపతి, వంశి తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## బుగ్గారం మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడి గా బీర్పూర్ తిరుపతి

**బుగ్గారం ప్రభాతవార్త:**



బుగ్గారంమండలంలోనీ సోమవారం రోజున సర్పంచులు సమావేశమై మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడి గా బీర్ పూర్ తిరుపతి ( గోపులాపూర్), ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా పంచిత ధర్మరాజు ( సిరికొండ), ఉపాధ్యక్షులుగా గట్టు శారద గంగారాం ( చిన్నాపుర్,) కార్యదర్శిగా నీలం నందిని సంతోష్ ( వెల్గొండ ), కోశాధికారీగా గాదే మహేష్ ( చందయ్యాపల్లె )లు కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మండల సర్పంచుల ఫోరం కార్యవర్గాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ తదితరులు అభినందించారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు.

**ధర్మపురి, ప్రభాతవార్త.**

ధర్మపురి మండల కేంద్రంతోపాటు మండలంలోని దమన్నపేట గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకల్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ధర్మపురిలోని 1981 ఎస్ఎస్సి మిత్రబృందం ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద విగ్రహం వద్ద ఉదయం వేళలో స్వామి వివేకానందుడి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పలువురు వక్తలు మాట్లాడుతూ స్వామి వివేకానందుడి ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. దమ్మన్నపేట గ్రామంలో నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 1981 ఎస్ఎస్సి మిత్ర బృందం కన్వీనర్ జక్కు రవీందర్, సభ్యులు మాడిశెట్టి శ్రీనివాస్, ఒడ్నాల రాజన్న, రాపర్తి రాములు, పారిపెల్లి రాజ మల్లయ్య ,చుంచుకాల కిష్టయ్య, దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ దండవేణి సత్తవ్వ, యువజన సంఘం అధ్యక్షుడు తోడేటి గంగాధర్, గ్రామానికి చెందిన నాయకులు పులిశెట్టి మల్లేశం, సొల్ల నరేష్, దండవేణి గంగ మల్లయ్య, యువజన సంఘం సభ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుడి హుండీ ఆదాయం రూ.62.87 లక్షలు.

**ధర్మపురి, ప్రభాతవార్త.**

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించగా రూ.62,87,523 సమకూరింది. అక్టోబర్ 17,2025 నుండి జనవరి 12,2026 వరకు 89 రోజులకు గాను ఇట్టి ఆదాయం సమకూరింది. అలాగే మిశ్రమ బంగారం 45 గ్రాములు, మిశ్రమ వెండి,4 కిలోల 280 గ్రాములు, విదేశీ నోట్లు 42 సమకూరాయి. దేవస్థానం ఆవరణలో ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, పాలక మండలి సభ్యులు గుడ్ల రవీందర్, స్తంభం కాడి గణేష్, బొల్లారపు పోచయ్య, మందుల మల్లేష్, రాపర్తి సాయి, సంబెట తిరుపతి, దేవస్థానం మాజీ డైరెక్టర్ గుని శెట్టి రవీందర్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, దేవస్థానం అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



## యువతరానికి స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

**మల్లారెడ్డి గొల్లపల్లి, ప్రభాతవార్త**

: నేటి తరానికి స్వామి వివేకానంద స్ఫూర్తి ప్రదాత అని దేశ సంస్కృతిని ప్రపంచానికి చాటిన మహోన్నత శక్తి స్వామి వివేకానంద అని మల్లన్నపేట సర్పంచ్ సిద్దెంకి లక్ష్మి మల్లారెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా మండలంలోని మల్లన్న పేటలో నూతనంగా ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని సర్పంచ్ సిద్దెంకి లక్ష్మీ మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతిని పాశ్చాత్య దేశాలకు పరిచయం చేశారని వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత దేశాభివృద్ధికి వివేకనంద ఆశయాలకు కృషి చేయాలని అన్నారు. అనంతరం 163 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఆవారి చందు, శంకర్రావుపేట, వెంగలాపూర్ సర్పంచులు గోలి గంగరెడ్డి, మేడిపల్లి రాంరెడ్డి, మల్లన్నపేట ,శంకర్రావుపేటఉపసర్పంచ్ లు ముత్యాల స్వామి, గుర్రం రంజిత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి భీమ సత్యం, వార్డు సభ్యులు కడ మండ వెంకట్, దారపు వంశీ, బొల్లి మోహన్, మద్దెల శైలజ, బండి విజయ్, లంబ లస్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నేతలు తమ వెంట వస్తే తాము చేసిన అభివృద్ధిని చూపిస్తాం.

**ధర్మపురి,ప్రభాతవార్త.**



రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తరచుగా బి ఆర్ ఎస్ గురించి ప్రస్తావిస్తూ, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏం అభివృద్ధి చేశారని విమర్శించడం సమంజసం కాదని, లక్ష్మణ్ కుమార్ తో పాటు కాంగ్రెస్ నేతలు తమ వెంట వస్తే ధర్మపురిలో తాము చేసిన అభివృద్ధి పనులను చూపిస్తామని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రస్తుతం మంత్రి లక్ష్మణ్ కుమార్ ధర్మపురిలో ఉంటున్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం రూ.1కోటి వ్యయంతో బిఆర్ఎస్ హయాంలోనే నిర్మించడం జరిగిందని, క్యాంప్ నుండి బయటకు వస్తే హై వే రోడ్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం రూ.16 కోట్లు నిధులు మంజూరు కాగా సగం వరకు పనులు పూర్తి చేశామని, మిగిలిన పనులకు సైతం నిధులు అలాగే ఉన్నాయని వివరించారు. అనంతరం నేషనల్ హైవే నిర్మాణ పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, అయ్యోరి రాజేష్, బండారి రంజిత్, ఒడ్నాల మల్లేశం, ఎల్లా గౌడ్, మైపాల్ రెడ్డి, చిలివేరి శ్యాం, కుమ్మరి లక్ష్మణ్, సయ్యద్ ఆసిఫ్, స్తంభంకాడి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## గంగదేవిపల్లిలో ముగ్గుల పోటీలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త**

: సంక్రాంతి పండగను పురస్కరించుకొని మండలంలోని గంగదేవి పల్లె ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రథమ బహుమతి కొలకాని హారిక, ద్వితీయ బహుమతి బోన్ల రమ్య, తృతీయ బహుమతి బోయపాతు మానస లు గెలుపొందగా వారికి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ కొలకాని జలంధర్, మని సాయి లు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, అంగన్వాడి టీచర్ స్వప్న, వివో ఉట్కూరు నీరజ గ్రామస్తులు పాల్గొన్నారు



## నందగిరి అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులుగా స్వామి

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



నందగిరి అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులుగా మారం పెల్లి స్వామిని ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మీ రాజాం ఆధ్వర్యంలో బ్యాలెట్ పత్రాల ఎన్నికలు నిర్వహించి గెలిచిన అభ్యర్థికి నియామక పత్ర అందజేశారు . అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన మారంపల్లి స్వామికి జిల్లా కార్యవర్గ సభ్యులు , స్థానిక నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి సమస్యల పైన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీకొండ మహేందర్, మారంపెల్లి శంకర్, ధ్యావ రమేష్, ఆరెల్లి సూర్య ప్రకాష్, మారంపెల్లి లచ్చయ్య, అంజయ్య నర్సయ్య, రవి, సురేష్, మచ్చ రాజేష్, లక్ష్మీ రాజాం, అజయ్, మారంపెల్లి సుధాకర్, హన్మయ్య, శ్రీనివాస్, దేవదాస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతిని నిర్వహించారు. సోమవారం మద్దులపల్లి గ్రామంలో ప్రధాన కూడలి వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి గ్రామ సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు . సర్పంచ్ బలరాం రెడ్డి మాట్లాడుతూ, స్వామి వివేకానంద ఆలోచనలు యువతకు మార్గదర్శకమని అన్నారు. గ్రామ యువత మద్యపానం, జూదం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ఎదిగి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంతో పాటు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెంటల తిరుపతి, ఎఎంసీ వైస్ చైర్మన్ సురకంటి సత్తి రెడ్డి, వార్డు సభ్యులు గుర్రం లత, శ్రీపెల్లి రమాదేవి, ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్, అరికట్ల కమలమ్మ, ఏముండ్ల జలజ, గన్నెబోయిన రాజేశం, దావు రవి, అజ్మీర గంగాజల , మాజీ ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివో సంఘ భవనాల నిర్మాణానికి రూ. 3 కోట్ల 30 లక్షలు మంజూరు

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని 23 గ్రామాలలో 33 మహిళ వివో సంఘ భవనాల నిర్మాణానికి రూ. 3 కోట్ల 30 లక్షల నిధులు మంజూరైనట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఐకెపి ఎపిఎం రఘువరన్ ఒక ప్రకటనలో తెలిపారు. 33 వివో సంఘాలకు రూ. 10 లక్షల అంచనా తో 3 కోట్ల 30 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో నిధులను విడుదల చేశారన్నారు. సంఘ భవనాలు నిర్మించడానికి రెండు గంటల చొప్పున స్థలాలు గుర్తించి సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభలు ఏర్పాటు చేసి ఈనెల 20 లోపు తీర్మానాలు చేయాలన్నారు. సంఘ భవనాలు మార్చి 30 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## మ్యాకవెంకయ్య పల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని మ్యాక వెంకయ్య పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి సర్పంచ్ జీల రాకేష్, పశు వైద్యాధికారి హేమలత, కార్యదర్శి శ్రీనివాస్ బహుమతులు ప్రధానం చేశారు. ముగ్గుల పోటీల్లో యువతులు ఆసక్తితో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో.. కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తాం..

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్యప్రసన్న ఓడితల ప్రణవ్ దిశ నిర్దేశంతో ముందుకు సాగుతాం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో కొద్ది రోజుల్లో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో కరీంనగర్ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్ర ప్రసన్న రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ సమీక్ష సమావేశానికి ప్రసన్న రెడ్డి ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సమావేశానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వేముల పుష్పలత అధ్యక్షత వహించారు. అత్యదికంగా తరలివచ్చిన మహిళా కాంగ్రెస్ నాయకులు ఉద్దేశించి జిల్లా నేత సత్యప్రసన్న మాట్లాడుతూ రేపు జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కొరకు మహిళ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి మహిళ కాంగ్రెస్ నేతలకు రేపు రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇచ్చే విధంగా సంపూర్ణ సహాకారం అందిస్తానని సత్యప్రసన్న హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ప్రతి మహిళ కాంగ్రెస్ కార్యకర్త, నాయకురాలు వ్యూహాత్మకమైన రీతిలో గడప గడపకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు రేపు రాబోయే కాలంలో సబ్బండ వర్గాల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాల గూర్చి ప్రతి కుటుంబానికి విశదీకరించాలని జిల్లా నేత సత్యప్రసన్న కాంగ్రెస్ పార్టీ మహిళా శ్రేణులకు సూచించారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో వార్డు వారిగా ఏ విధంగా విజయం సాధించాలో ప్రతి మహిళా కార్యకర్త నుండి సూచనలు తీసుకున్నారు. ఈ ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్థులకు పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు విజయం దిశగా కష్టపడాలని ఆమె సూచించారు. అదే విధంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్ పేరును మార్పు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఒక లక్ష మెంబర్ షిప్ చేసుకుంటూ ఈ ఉపాధి పథకం వ్యతిరేకిస్తూ ఎంజిఎన్ఆర్ఈజిప బచావో అంటూ నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ చట్టం మార్చి నాటికి 40 శాతం రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చు పెట్టుకోమని కేంద్రం అనడం ఈ పథకాన్ని పేదలకు ఉపాధి లేకుండా చేయడమేనని ఆమె కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి యధావిదిగా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేందుకు అందరం కృషి చేయాలని సత్యప్రసన్న పిలుపునిచ్చారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు సారధ్యంలో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను కైవసం చేసుకోవాలని ప్రణవ్ బాబు దిశనిర్దేశం మేరకు నడుచుకోవాలని సత్యప్రసన్న సూచించారు. అనంతరం వాయునాడ్ పార్లమెంట్ సభ్యురాలు, ఏఐసిసి జనరల్ సెక్రటరి ప్రియాంకా గాంధీ జన్మదిన వేడుకలను కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పుల్ల రాధ, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆలేటి సుశీల, జిల్లా మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావణ్య, జమ్మికుంట మండల మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



# చెల్పూర్‌లో.,. అలంరించిన ముగ్గుల పోటీలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీ ఆవరణలో సోమవారం గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంత్రి పండుగ సందర్భంగా గ్రామంలోని యువతులు, మహిళలు, పిల్లలు అన్ని వార్డుల నుండి అధిక సంఖ్యలో హజరై అంగరంగ వైభవంగా రంగవల్లుల ముగ్గుల పోటీలలో పాలుపంచుకున్నారు. సప్తవర్ణాల పుష్పాలతో మహిళ మనులు పోటాపోటిగా అద్బుతమైన సందర్భోచితమైన సందేశాత్మకమైన ముగ్గులను వేసి చూపురులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కస్తూరి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ఆంద్ర ప్రాంతానికి పరిమితమైంది కాదని, తెలంగాణ సంస్కృతి, సాంప్రాదాయాల పండుగని ఆమె అన్నారు. తెలంగాణ పల్లెల్లో మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతి పండుగ పర్వదినాలు వాకిళ్లలలో ఆవుపేడతో నీరు చల్లి గొబ్బెమ్మళ్లు, రేగుపండ్లు రంగు రంగు పుష్పాలు, నవధాన్యాలు పెట్టే పవిత్ర పండుగని గంగరెద్దులను చేతపట్టుకుని గడప గడపకు తిరిగి డూ డూ బసవన్నతో పల్లెలను ఆశీర్వదించే పవిత్ర పండుగని, హరిదాసుల కీర్తనలు పల్లెల్లో నేటికి మన సాంప్రదాయాలను చాటి చెబుతున్నాయని సర్పంచ్ కస్తూరి అన్నారు. ముగ్గుల పోటిలలో గెలుపొందిన వారికి సర్పంచ్ వంతుడుపుల కస్తూరి పంచాయితీ పాలకవర్గం చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేసారు. మాజీ గ్రామ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు మొలుగూరి మొగిలయ్య, ప్రభాకర్ రెడ్డి, మోడం పద్మ, పంజాల జ్యోతి, భారతి, యండి రహింలతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్టు యాదగిరికి రాష్ట్రస్థాయి సర్వోత్తమ సేవ పురస్కారం.. ప్రధానం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన మండల యాదగిరి గత 30సంవత్సరాలుగా పత్రిక రంగంలో విశిష్ట సేవలు అందించి ఆయన వ్యాస సంపుటిల ద్వారా సామజానికి చేసిన సేవను గుర్తించి ఆదివారం రాత్రి రాష్ట్ర రాజదాని హైద్రాబాద్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో యాదగిరికి రాష్ట్రస్థాయి సర్వోత్తమ పురస్కారాన్ని మానవ విలువల పరిరక్షణ సేవ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ ఎంపిక చేయగా, ఈ కార్యక్రమానికి రాష్ట్ర పోలిసింగ్ హౌసింగ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, డాక్టర్ శివనాగర్జున రెడ్డి, ఫిల్మి ఆర్టిస్ట్ ఐశ్వర్య, డాక్టర్ ఝాన్సిరాంలు శాలువా కప్పి సర్వోత్తమ పురస్కారాన్ని అవార్డు అందజేసారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా యాదగిరి కరీంనగర్ జిల్లాలో పత్రికరంగంలో అందిస్తున్న నిస్వార్థ సామాజిక సేవలు వెలకట్టలేనివన్నారు. వృత్తి పరంగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ఏళ్ల తరబడి సామాజిక దృకృథాన్నే పరమార్థంగా భావించి, సమాజంలో తమ వంతు పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నారని వక్తలు కొనియాడారు. రానున్న కాలంలో మానవత విలువలు పెంపొందించే దిశగా అహర్నిశలు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. యాదగిరి అవార్డు రావడం పట్ల హుజురాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు హర్షం వ్యక్తం చేయగా, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు.




# ఘనంగా జమ్మికుంటలో.. స్వామి వివేకానందం జయంతి వేడుకలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో సోమవారం స్వామి వివేకానందం జయంతి వేడుకలను పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొడిగే శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొలకాని రాజు, బొడిగే శ్రీకాంత్‌లు మాట్లాడుతూ 1863లో కొలకత్త నగరంలో జన్మించిన స్వామి వివేకానంద తన చిన్నతనం నుండి రామకృష్ణ



పరమహంస ప్రియశిష్యుడిగా ఆద్యాత్మిక మార్గంలో నడిచారని వారు అన్నారు. స్వామి వివేకానందం అసలు పేరు నరేంద్రనాథ్ దత్త అని వారు పేర్కొన్నారు. స్వామి వివేకానంద వేదాంత, యోగ, తత్వ శాస్త్రంలో సమాజంపై అత్యంత ప్రభావం కల్గించిన అత్యంత ప్రభావం కల్గిన నాయకుడని వారు పేర్కొన్నారు. దేశంలో రామకృష్ణ మఠాన్ని స్థాపించి దాని ద్వారా భారతదేశ యువతకు దిశ నిర్దేశం చేసాడని వారు పేర్కొన్నారు. 39 ఏళ్ల వయస్సులోనే ఆయన మరణించాడని ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1984 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతియ యువజన దినోత్సవంగా ప్రకటించిందని వక్తలు పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే స్వామి వివేకానందం ఒక గొప్ప ఆధ్యాత్మిక గురువుని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, దొంతల రాజ్‌కుమార్, కైలసకోటి గణేష్, శశికల, స్వరూప, నిరూపరాణి, కాంగ్రెస్ పార్టీ యూత్ సీనియర్ నాయకులు మహ్మద్ సజ్జు, ప్రశాంత్, సన్ని, రమేష్, ఆకినపల్లి శ్యాంలతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఎన్‌టీపీసీ పీటీఎస్‌లో వింటర్ జీఈఎం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఎన్‌టీపీసీ పవర్ ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహించిన వింటర్ జీఈఎం కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా కాకతీయ ఆడిటోరియంలో ఘనంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. శీతాకాల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జీఈఎం విద్యార్థులు తమ శిక్షణను



విజయవంతంగా పూర్తి చేశారు. ముగింపు కార్యక్రమం దీప ప్రజ్వలనతో ప్రారంభమై, ఎన్‌టీపీసీ గీతం ఆలపనతో కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ టీ) చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు డీఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా హెచ్‌ఆర్ విభాగాధిపతి బిజోయ్ కుమార్ సిక్దార్ మాట్లాడుతూ, ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. జీఈఎం విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ టీ) జీఈఎం-2025 ముగింపుపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, యువత శిక్షణకు ఎన్‌టీపీసీ ఎల్లవేళలా ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కార్యక్రమం ముగింపులో డీజీఎం (హెచ్‌ఆర్) ప్రవీణ్ కుమార్ చౌదరి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కార్యక్రమాన్ని అధికారికంగా ముగించారు. వింటర్ జీఈఎం కార్యక్రమం ద్వారా సామాజిక అభివృద్ధి, యువశక్తి సాధికారత లక్ష్యంగా ఎన్‌టీపీసీ కొనసాగిస్తున్న కృషికి ఇది మరో నిదర్శనంగా నిలిచిందని అధికారులు తెలిపారు.



# మంత్రుల పర్యటన అధికార పార్టీకి ఎంత మేలు?

**రామగుండం మున్సిపల్ ఎన్నికల వేళ క్షేత్రస్థాయిలో పనిచేయనుందా?**
**జనాలలో మిశ్రమ స్పందన.**
**. కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, రాష్ట్ర మంత్రుల వరుస పర్యటనలు రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు తెరలేపుతున్నాయి. అధికారికంగా ఇవన్నీ అభివృద్ధి పనుల పరిశీలన, ప్రభుత్వ పథకాల సమీక్షలుగానే చెప్పుకుంటున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం ఇవి కార్పొరేషన్ ఎన్నికలకు "గ్రౌండ్ ప్రిపరేషన్"గా మారుతున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవల రామగుండం, గోదావరిఖని ప్రాంతాల్లో జరిగిన మంత్రుల పర్యటనలు, సభలు, సమావేశాలు ఈ సందేహాలకు మరింత బలం చేకూర్చుతున్నాయి. అభివృద్ధి పేరుతో రాజకీయ సందేశమా? మంత్రి స్థాయి నేతలు జిల్లాకు, ముఖ్యంగా రామగుండం కార్పొరేషన్ పరిధిలో పర్యటించినప్పుడల్లా అభివృద్ధి పనులే ప్రధాన అజెండాగా ముందుకు వస్తున్నాయి. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, హౌసింగ్ ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలు.. ఇలా అంశాల జాబితా పొడవుగా ఉంది. అయితే, ఈ సమావేశాల్లో మంత్రుల ప్రసంగాలు మాత్రం స్పష్టమైన రాజకీయ సంకేతాలనిస్తున్నాయన్న అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది. "ప్రజల మద్దతుతోనే ప్రభుత్వం నిలబడి ఉంది", "రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలే తీర్పు ఇవ్వాలి" వంటి మాటలు కార్పొరేషన్ ఎన్నికలనే లక్ష్యంగా ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. కార్పొరేషన్ ఎన్నికల ముందస్తు వ్యూహమా? రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు ఒకే విడతలో నిర్వహించే అవకాశాలపై ఇప్పటికే అధికారిక సంకేతాలు వచ్చాయి. షెడ్యూల్ ప్రకటనకు ముందే మంత్రులు రంగంలోకి దిగడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. గతంలో జరిగిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ఈసారి అధికార పార్టీ ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు వ్యూహాన్ని అమలు చేస్తోందన్న విశ్లేషణ వినిపిస్తోంది. మంత్రుల పర్యటనల ద్వారా స్థానిక నేతలను యాక్టివ్ చేయడం, పార్టీ శ్రేణులకు ఉత్సాహం నింపడం ప్రధాన లక్ష్యమన్న వాదన ఉంది.

క్షేత్రస్థాయిలో కదలి మంత్రుల పర్యటనలతో రామగుండం రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు చురుకుగా మారారు. ఎక్కడ సమావేశం జరిగినా పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరవుతూ తమ ఉనికిని చాటుతున్నారు. కొన్నిచోట్ల సమస్యలపై వినతిపత్రాలు అందించడం, మరికొన్నిచోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు జరగడం ద్వారా ప్రజల్లో సానుకూల అభిప్రాయం ఏర్పడేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది ఎన్నికల ముందు సహజంగా కనిపించే రాజకీయ కదలికేనన్న అభిప్రాయం కూడా ఉంది. సంక్షేమ పథకాల ప్రస్తావ ప్రతి పర్యటనలోనూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రస్తావన తప్పనిసరిగా చోటు దక్కుతోంది. ఇళ్ల పథకాలు, రేషన్, పెన్షన్లు, ఆర్థిక సహాయం వంటి అంశాలను మంత్రులు పదేపదే గుర్తు చేస్తున్నారు. "ప్రభుత్వం చేస్తున్నది చెప్పుకోవడం తప్పు కాదు" అన్న మాటలతో పాటు, "ఇవి కొనసాగాలంటే ప్రజల మద్దతు అవసరం" అనే సందేశం స్పష్టంగా వెళ్లుతోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

ఎన్నికల ముందు ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నమేనన్న విమర్శలు ప్రతిపక్షాల నుంచి వినిపిస్తున్నాయి. అధికార పార్టీ లాభమా? మంత్రుల పర్యటనల వల్ల అధికార పార్టీకి క్షేత్రస్థాయిలో లాభం చేకూరుతుందా? అన్న ప్రశ్నకు స్పష్టమైన సమాధానం ఇప్పుడే చెప్పడం కష్టం. అయితే, పార్టీ శ్రేణుల్లో మాత్రం ఉత్సాహం పెరిగిందన్నది వాస్తవం. "మంత్రులు స్వయంగా వచ్చి సమస్యలు వింటున్నారు" అన్న భావన కొంతమేర ప్రజల్లో నెలకొంటోంది. ఇదే భావన ఓట్లుగా మారుతుందా? లేక కేవలం కార్యక్రమాలకే పరిమితమవుతుందా? అన్నది ఎన్నికల ఫలితాలే తేల్చాల్సి ఉంటుంది. ప్రతిపక్షాల విమర్శలు మరోవైపు ప్రతిపక్ష పార్టీలు ఈ పర్యటనలను తీవ్రంగా విమర్శిస్తున్నాయి. అభివృద్ధి పేరుతో ఎన్నికల ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తున్నాయి. "ఎన్నికల కోడ్ వచ్చాక ఇవన్నీ ఆగిపోతాయి" అని వ్యాఖ్యానిస్తున్నాయి. మంత్రుల పర్యటనలు ప్రజాధనంతో జరుగుతున్నాయని, వాటిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం తగదని ప్రతిపక్ష నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రజల స్పందన ఎలా? క్షేత్రస్థాయిలో చూస్తే ప్రజల స్పందన మిశ్రమంగా ఉంది. కొందరు మంత్రుల పర్యటనలను స్వాగతిస్తుంటే, మరికొందరు మాత్రం "ఎన్నికలప్పుడు మాత్రమే గుర్తుకొస్తారా?" అన్న ప్రశ్న వేస్తున్నారు. రోజువారీ సమస్యలు పరిష్కారమైతేనే రాజకీయ లాభమని, కేవలం పర్యటనలతో ఫలితం ఉండదన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది.

ఎన్నికల లాబీగా మారుతుందా?మొత్తానికి రామగుండంలో మంత్రుల పర్యటనలు కార్పొరేషన్ ఎన్నికలకు ప్రత్యక్షంగా లాబీగా మారుతున్నాయా? అన్న ప్రశ్నకు రాజకీయ వర్గాల్లో అవుననే సమాధానమే ఎక్కువగా వినిపిస్తోంది. అధికారికంగా అభివృద్ధి కార్యక్రమాల పేరుతో సాగుతున్నప్పటికీ, అంతర్లీనంగా ఎన్నికల సమీకరణాలే ప్రధానంగా కనిపిస్తున్నాయన్న విశ్లేషణ బలపడుతోంది. ఇకపై ఈ పర్యటనలు మరింత వేగం పెంచుతాయా? లేక ఎన్నికల షెడ్యూల్‌తో బ్రేక్ పడుతుందా? అన్నది కాలమే చెప్పాల్సిన ప్రశ్న.

# రామగుండం కార్పొరేషన్ తుది ఓటరు జాబితా విడుదల

**60 డివిజన్లలో 1.83 లక్షల ఓటర్లు..**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో కీలకమైన తుది ఓటరు జాబితాను సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రచురించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఈ జాబితాను అధికారికంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, రిటర్నింగ్ అధికారి ఆంజనేయులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు శంకర్‌రావు, ఖాజా, టీపిబీఓలు హిమజ, సింధూజ తదితరులు పాల్గొన్నారు. తుది ఓటరు జాబితాను కార్యాలయంలో ప్రదర్శించడంతో పాటు సంబంధిత అధికారులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | Ward - 1 | 1698 | 1727 | 0 | 3425 |
| 2 | Ward - 2 | 1336 | 1393 | 0 | 2729 |
| 3 | Ward - 3 | 1236 | 1323 | 0 | 2559 |
| 4 | Ward - 4 | 1400 | 1325 | 0 | 2725 |
| 5 | Ward - 5 | 1500 | 1438 | 1 | 2939 |
| 6 | Ward - 6 | 1295 | 1333 | 0 | 2628 |
| 7 | Ward - 7 | 1816 | 1729 | 0 | 3545 |
| 8 | Ward - 8 | 1413 | 1482 | 6 | 2901 |
| 9 | Ward - 9 | 1674 | 1825 | 0 | 3499 |

పరిశీలించారు. 60 డివిజన్లలో 13.83 లక్షల ఓటర్లు తుది జాబితా ప్రకారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లలో మొత్తం 1,83,049 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుష ఓటర్లు 91,441 మంది కాగా, మహిళా ఓటర్లు 91,578 మంది ఉన్నారు. మహిళా ఓటర్లు పురుషుల కంటే స్వల్పంగా అధికంగా ఉన్నారు. అదేవిధంగా "ఇతరుల్లు" కేటగిరీలో 30 మంది ఓటర్లు నమోదయ్యారు. రాజకీయ వర్గాల్లో కదలి తుది ఓటరు జాబితా విడుదలతో రామగుండం రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. కార్పొరేషన్ ఎన్నికలకు సన్నాహాలు చేస్తున్న రాజకీయ పార్టీలకు ఇది కీలక దశగా మారింది. డివిజన్ వారీగా ఓటర్ల సంఖ్య, మహిళా ఓటర్ల ఆధిక్యం వంటి అంశాలపై ఇప్పటికే పార్టీ నేతలు లెక్కలు వేసే పనిలో పడ్డారు. ముఖ్యంగా మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటంతో వారి మద్దతు ఎవరి వైపు ఉంటుందన్న అంశంపై రాజకీయ విశ్లేషణలు మొదలయ్యాయి. ఓటర్లకు అవగాహ నతుది ఓటరు జాబితా ప్రచురణతో ఓటర్లు తమ పేరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా జాబితా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇకపై ఎన్నికల షెడ్యూల్ ప్రకారం తదుపరి దశల ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల ముంగిట కీలక అడుగు కార్పొరేషన్ ఎన్నికలకు ముందు తుది ఓటరు జాబితా విడు దల కావడం కీలక మైలు రాయిగా భావిస్తున్నారు. ఓటర్ల సంఖ్య ఆధారంగా ప్రచార వ్యూహాలు సిద్ధం చేసుకునే పనిలో రాజకీయ పార్టీలు బిజీగా మారాయి. రామగుండం కార్పొరేషన్ ఎన్నికల పోరు ఇకపై మరింత ఉత్కంఠగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఆర్జీ 3 నూతన జిఎంకు టిబిజికెఎస్ నేతల సన్మానం

ామగిరి, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 3 నూతన జిఎం సుంకర మధుసూదన్‌ను టిబిజికెఎస్ ఆర్జీ 3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో సెంట్రల్ కమిటీ, డివిజన్ కమిటీ, ఓసి 1, ఓసి 2, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్, సిహెచ్‌పి పిట్ కమిటీల సభ్యులు సోమవారం ఘనంగా సత్కరించారు. అనంతరం సమస్యలపై జిఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు పాశం శ్రీనివాస్, రెడ్డి, బోయినపల్లి శ్రీకాంతరావు, ఈసంపల్లి రమేష్, గట్టు శ్రీనివాస్, ఓసి ఫిట్ సెక్రటరీలు వేముల రవిశంకర్, గిటుకు శ్రీనివాస్, బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రెటరీలు చిప్ప సురేష్, భోగం పూర్ణాకర్, ఓసి అసిస్టెంట్ పెట్ సెక్రటరీలు వీరగోని సంతోష్ గౌడ్, సిహెచ్.శ్రీనివాస్, సీనియర్ నాయకులు టి.ప్రవీణ్, సుద్దాల తిరుపతి, కుమ్మరి కుంట వెంకటేశం, మోసం రమేష్, అంబటి చిరంజీవి, పూజారి కిరణ్, గోపిడి శ్రీనివాస్ రెడ్డి, కొలిపాక రాజయ్య, పిట్టల సదయ్య, జగ్గాని యశ్వంత్, సందీప్ రెడ్డి, ఎం శ్రీనివాస్, గరిమిళ్ళ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుల తడకగా ఓటర్ జాబితా

సుల్తానాబాద్,ప్రభాతవా

స్తుల్తానాబాద్ మున్సిపల్ జాబితా తప్పుగా ఉందని ఓటర్ జాబితా సవరణ నిమిత్తమై మేము ఇచ్చిన ఆర్జీ ని సుల్తానాబాద్ మున్సిపల్ కమీషనర్ అహంకార దొరణితో తోసిపుచ్చారని గాంధీ నగర్ కు చెందిన సీనియర్ టాక్స్ కన్సల్టెంట్ వెంగల్ దాస్ శ్రీధర్ ఆరోపించారు. ఓట్లను రెండు బూత్ లలో ఉన్న విషయాన్ని 05.01.2026 రోజున నేను, నా సతీమణి ప్రత్యేక ఆర్జీ ద్వారా కమిషనర్ కు విన్నవించడం జరిగినా కాని సదరు కమిషనర్ అహంకార ధోరణి తో మా అర్జిలపై ఎలాంటి చర్య తీసుకోకపోకవడమే కాక మేము వెళ్లి అడిగితే మీరు సరైన సమయములో ఆర్జీ ఇవ్వలేదని దురుసుగా సమాదానం ఇచ్చాడన్నారు. మా ఆర్జీ కాపీని ఇందువెంట జత చేస్వామి, దానిలో ఉన్న తేదిని మీరే పరిశీలించగలరని ఆన్నారు. ఓటరు జాబితా ఎంత మేరకు సవరణ శాస్త్రీయంగా జరిగిందో అర్థం అవుతుందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ చర్య తీసుకుని స్పందించాలన్నారు

## ఆస్తి కోసం పెంచిన తల్లిని చంపిన దత్తత కొడుకు

సుల్తానాబాద్, ప్రభాతవార్త

ఆస్తికోసం పెంచిన తల్లిని కడతెరిచిన కొడుకు సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని ఐలవేని భాగ్యమ కొమండ్లపల్లి గ్రామానికి చెందిన ఆమెకు సంతానం లేకపోవడంతో, తన మరిది కుమారుడైన ఐలవేని సాయి ని దత్తత తీసుకుని పెంచింది. గత 4 నెలల క్రితం భాగ్యమ్మ భర్త రాజయ్య చనిపోగా నిందితుడు సాయి మద్యానికి బానిస కాగా మరి ఎలాంటి పనులు చేయకపోవడంతో, మృతురాలు అతడిని తరచుగా మందలించేదనీ దీనిని మనస్సులో పెట్టుకుని,అదేవిధంగా ఆమెను చంపినట్లయితే ఆమెకు సంబంధించిన ఆస్తి కూడా అతనికే వస్తుందని నిందితుడు తన దత్తత తల్లి నీ హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. మృతురాలిని హత్య చేయాలనే ఉద్దేశంతో నిందితుడు ఆమెకు మద్యం తాగించి, అనంతరం గొంతు నులిమి హత్య చేశాడన్నారు. ఇట్టి విషయంలో మృతురాలి బంధువులు నిందితున్ని గట్టిగా నిలదీయడంతో విషయం వెలుగు లోకి వచ్చింది. మృతురాలి అన్న పిట్టల రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేశారు.

## పెద్దాపూర్ లో ముగ్గుల పోటీలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్,గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,గ్రాండ్ మాస్టర్ అక్బర్ ఖాన్ పాల్గొన్నారు.ఈ ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి బుర్ర జాహ్నవి,రెండో బహుమతి పెసరు స్వాత్విక,మూడో బహుమతి వడ్లకొండ లిఖిత గెలుపొందారు.ఈ కార్యక్రమం నిర్వాహకులు బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మీ నరసయ్య,వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు కొండపల్లి కృష్ణమూర్తి,బొజ్జ రవి,గూడూరు శ్రీనివాస్,ఉయ్యాల శ్రీనివాస్,చొప్పరి లచ్చయ్య,గ్రామస్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశ యువతకు స్ఫూర్తిదాత స్వామి వివేకానం

రామగిరి, ప్రభాతవార్త:



భారతదేశ గొప్పతనాన్ని సనాతన ధర్మం గురించి ప్రపంచానికి చెప్పిన మహోన్నత వ్యక్తి దేశ యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి దాత అని బిజెపి సీనియర్ నాయకుడు మోల్మూరు శ్రీనివాస్ పటేల్, కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి కొప్పుల గణపతి పటేల్ అన్నారు. సోమవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సెంటనరి కాలనీ స్టేడియం ముందు గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బానోత్ చందు నాయక్, ఉడత శంకర్ యాదవ్, దొంతుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊర్లకు వెళ్తే వారు జాగ్రత్తలు పాటించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగకు ఊర్లకు, స్వస్థలాలకు వెళ్లేవారు పోలీసుల సూచనలు, తగిన జాగ్రత్తలు పాటించాలని పెద్దపల్లి ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు సూచించారు. పండుగ సమయంలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున ప్రజలు తమ పిల్లలతో కలిసి స్వస్థలకువెళ్ళినప్పుడు ఇంట్లో దొంగలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఊర్లకు వెళ్తున్న ప్రజలు మీ ఇంటికి తాళం వేసుకొని, తాళం వేసిన విషయం కనబడకుండా డోర్ కర్టెన్ వేసుకోవాలని సూచించారు. ఇంటి ముందు, వెనకాల లైట్లు వేసి ఉంచాలన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఇంటికి సీసీ కెమెరాలు అమర్చుకోవాలని తెలిపారు. ఇంట్లో గల విలువైన వస్తువులు బంగారం, డబ్బులు బీరువాలో దాచి ఉంచకుండా బ్యాంకు లాఖరులో భద్రపరచుకోవాలని, లేకపోతే వెంట తీసుకుని వెళ్లాలన్నారు. ఊరికి వెళ్తున్న విషయం స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లాలని, దీనివలన ఇంటిపై పోలీసు వారు ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. కాలనీలోకి అపరిచితులు, కొత్త వ్యక్తులు తారసపడినప్పుడు వెంటనే 8712659484, 8712656506 లేదా 100కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా ఒంటరిగా ఉన్న మహిళలను చూసి అపరిచిత వ్యక్తులు వారితో మాట్లాడి ఏదైనా ఇంటి అడ్రస్, ఎవరి వివర్కాలైన అడిగి మీరు వారితో మాట్లాడుతున్న క్రమంలో ఆదమర్చి ఉన్నప్పుడు మెడలోని బంగారం ఎత్తుకుపోయే అవకాశం ఉందని, కొత్త వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## బిసి మహానీయుల పేర్లు జిల్లాలకు పెట్టాలిలేకపోతే బిసి ఉద్యమం బలోపేతం చేస్తాం

### పెద్దపల్లి బిసి జెఎసి వైస్ ఛైర్మన్ కొండి సతీష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తరువాత వాటికి బిసి మహనీయుల పేర్లను పెట్టాలని పెద్దపల్లి బిసి జెఎసి వైస్ ఛైర్మెన్ కొండి సతీష్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా చేసిన జిల్లాలను సరిదిద్ది పునర్ వ్యవస్థీకరించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్వ్యస్థీకరణ చేయాలనుకోవడం శుభపరిణామం అన్నారు. జిల్లాలకు కేవలం అగ్రకుల నేతల పేర్ల పెట్టి చేతులు దులుపుకోవద్దని, బిసిల అభ్యున్నతి కోసం కృషి చేసిన బిసి మహనీయులు ఎందరో ఉన్నారని, వారి పేర్లను జిల్లాలకు పెట్టాలన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ లాంటి నేతల పేర్లు పెట్టకపోతే బిసిలందరిని ఏకతాటి పైకి తీసుకొచ్చి బిసి ఉద్యమం బలోపేతం చేస్తామని తెలిపారు.

## డి 83 ఉప కాలువకు మరమ్మత్తులు చేపట్టండి



ఎద్దపల్లి, ప్రభాతవార్త:

ఎస్ఆర్ఎస్పి డి 83 ఉప కాలువ ఆర్ఎస్డి 4కు వెంటనే మరమ్మత్తులు చేసి కాల్వశ్రీరాంపూర్ మండలంలోని చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతి అందజేశారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని చిట్టచివరి గ్రామ్కాలైన జాఫర్ఖాన్పేట, పెద్దరాతిపల్లి, ఇద్దులాపూర్ రైతులకు ఎస్ఆర్ఎస్పి సాగు నీరు అందడం లేదని, ఉప కాలువకు మరమ్మత్తులు చేపట్టి, పిచ్చిమొక్కలను తొలగించి రెండో విడుతల్కోనైనా నీళ్లు అందేలా చూడాలని అధికారులను కోరారు. ఆయన వెంట బిసి జెఎసి రాష్ట్ర కో కన్వీనర్ రాజేందర్ నేత, పలువురు రైతులున్నారు.

## దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహానీయుడు స్వామి వివేక నందుడు



రామగిరి, ప్రభాతవార్త:

దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహానీయుడు స్వామి వివేక నందుడని పలువురు వక్తలు అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవంను కమాన్పూర్ మండల కేంద్రంలోని విశ్వ విజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపకుడు మల్లారపు అరుణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేక నందుని చిత్ర పటానికి పూలు సమర్పించారు. స్వామి వివేక నందుని ఆలోచనలు యువతకు ఎప్పటికీ మార్గదర్శకమన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, జంగపల్లి రాజేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, బిఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడప కృష్ణమూర్తి, బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్, ఇరుగురాల పోశం, జంగపల్లి అజయ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, నాయకులు అనవేన లక్ష్మి రాజాం, జంగపల్లి పెద్ద శ్రీనివాస్, జంగపల్లి సతీష్, కొమ్ము శ్రీనివాస్, చిప్పకుర్తి సతీష్, వార్డు మెంబర్లు మెరుగు కుమార్, గుంజపడుగు నవీన్, పంజా సాయిరాం, తూటి రాజ్ కుమార్, పచ్చునురి రాజు తో పాటు మాల్యాల కుమార్, జూల నాగరాజు, మల్యాల మహేష్, కంపెల్లి స్వరాజ్, జంగపల్లి చిన్న శ్రీనివాస్, మోర ప్రశాంత్, కమ్మగోని అనిల్, జంగపల్లి సారయ్య, రణవేన రమేష్, టెక్కమ్ మహేష్, గన్నెవరపు నర్సన్న, సాగర్ల నరేష్ కుమార్, జంగపల్లి రవి, ఈదునూరి నాగరాజు, తుండ్ల ఐలయ్య తదితరులున్నారు.

## వ్యాయామ విద్య ఉపాధ్యాయుల క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం రూపొందించన నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ను సంఘం పెద్దపల్లి శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వేల్పుల సురేందర్, దాసరి రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫిజికల్ ఎడ్యుకేషన్కు మంచి గుర్తింపు తీసుకురావడానికి స్పోర్ట్స్ కు ముఖ్య ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు చాలా సంవత్సరాల అప్గ్రేడేషన్ సమస్యను పరిష్కరించి పిటిటిలందరినీ పిడిలుగా, స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు కల్పించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ ఎ.సురేష్, పేట రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, సంఘ సభ్యులు కె.సమ్మయ్య, ఎన్.శ్రీనివాస్, టి.ప్రణయ్, సతీ ష, వెంకటేష్, ఎండి.షఫీ, సత్యనారాయణ, కాసిం, నాసిం, తదితరులున్నారు.



## సంస్కృతి, సంప్రదాయాలకు కెసిఆర్ పెద్దపీట

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలకు తొలి సిఎం కెసిఆర్ పెద్దపీట వేశారని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక అబ్దుల్ కలాం స్టేడియంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగ వల్లుల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి ఆడబిడ్డను గత సిఎం కెసిఆర్ కంటికి రెప్పలా కాపాడారని అన్నారు. రాబోవు కాలంలో కేసీఆర్ పాలన రావాలని, సంక్రాంతి పండుగ నాడు జై తెలంగాణ... జై కేసీఆర్ అంటూ మహిళామణులంతా ముగ్గులు పెట్టాలని పిలుపునిచ్చారు. 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆడబిడ్డలకు జరిగింది ఏమీ లేదని, రెండు సంవత్సరాలుగా బతుకమ్మ పండుగకు బతుకమ్మ చీరలు అందించలేకపోయరన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పాలన పట్ల విసిగిపోయారని, కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని అన్నారు. అనంతరం పోటీల్లో మొదటి విజేతలకు రూ.10వేలు, రెండవ విజేతలకు రూ.5వేలు, మూడవ విజేతలకు రూ.3వేలు, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 300 మంది మహిళలకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మూల విజయ రెడ్డి, బాదె అంజలి, మేడి సదానందం, కిషన్ రెడ్డి, తాళ్ల రాజయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాగిలిగొండలో దారుణం...

**గేదలు మేసే దగ్గర ఇరువురు ఘర్షణ...**

**పదహారేళ్లు బాలుడు సుమంత్ కత్తితో దాడి ...**

**దాడిలో గాయపడిన మాజీ సర్పంచ్ కొడుకు చాట్ల జాషువా**

**పరారీలో ఉన్న నిందితుడు తోటపల్లి సుమంత్ ...**

**గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు ...**

**పోలీసుల అదుపులో నిందితుడు సుమంత్ తండ్రి అర్జున్ ...**

చింతకాని ప్రభాత వార్త

జనవరి 12 చినికి చినికి గాలి తుఫాను అయినా చందంగా ఇంటి పక్కన ఉన్న పేరడలో గేదెలు మేసే దగ్గర ఇరువురు ఘర్షణ పడి.. చివరకు కత్తితో దాడి చేసుకునే దారుణస్థితి నెలకొన్న సంఘటన మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది ..స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామానికి చెందిన తోటపల్లి అర్జున్ కు సంబంధించిన గేదలు ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చాట్ల యేసుకు చెందిన పెరడ ,(దొడ్డిలో) గడ్డిజాడు లో అర్జున్ కు చెందిన గేదలు మేస్తున్నాయన్నారు దీనిలో చాట్ల యేసు అర్జున్ గేదలను బయటకు వెళ్లగొట్టే క్రమం లో తోటపల్లి అర్జున్ !!చాట్ల యేసు ఇరువురు మధ్య గత ఆదివారం రాత్రి ఘర్షణ చోటు చేసుకోవడంతో ఈ క్రమంలో చుట్టుపక్కల వారు వచ్చి ఇరువురిని గద్దించి నచ్చజెప్పి వెళ్లరని వారు తెలిపారు రాత్రి జరిగిన ఘర్షణను దృష్టిలో పెట్టుకున్న తోటపల్లి అర్జున్ కొడుకు పదారేళ్ల బాలుడు సోమవారం మధ్యాహ్నం సమయంలో చాట్ల ఏసు కుమారుడు చాట్ల జాషువా తన ఇంటిదగ్గర ఉన్న సమయం లో సుమంత్ తన వెంట తీసుకొని వచ్చిన కత్తితో ఉన్నపలంగా దాడి చేసి పారిపోయినాడని వారు తెలిపారు దీంతో జాషువా రక్తపు మడుగులో పడి పోవడంతో చుట్టుపక్కల వారు హుటా హుటిన జాషువా లో ఖమ్మం ప్రైవేట్ హాస్పటల్ కు తీసుకెళ్లారు ఇట్టి సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దాడి ఘటనపై విచారించి నిందితుడు తండ్రి తోటపల్లి అర్జున్ అదుపులో తీసుకొన్నారు నిందితుడు సుమంత్ పరారీలో ఉండటంతో పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు పరారి లో ఉన్న సుమంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## నిషేధిత గంజాయి పట్టివేత

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ గణేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కే తిరుపతి ల ఆదేశాల మేరకు ఎస్సై సిహెచ్ శ్రీహరి రావు, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది భద్రాచలం ఆర్టిఓ ఆఫీస్ ఎదురుగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నలుగురు వ్యక్తులు ఆటోలో అనుమానాస్పదంగా ఉండగా వారిని తనిఖీ చేయగా వారి వద్ద 11.300 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. వీరి వద్ద నుండి 4 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఒరిస్సా రాష్ట్రం కలిమెల ప్రాంతం నుండి భద్రాచలం నకు ఈ గంజాయిని తరలిస్తున్నట్టు విచారణలో తేలింది. మణుగూరు, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన నలుగురు వ్యక్తులు బాహ్యావరపు వరప్రసాద్, నల్లపు కళ్యాణ్,బోడ తరుణ్ తేజ, వాగే సాయి చరణ్ లను అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ కోసం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ తరలించడం జరిగిందని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీ లలో ఎస్సై శ్రీహరి రావు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎం ఏ. కరీం, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్,హరీష్, వీరబాబు, ఉపేందర్ పాల్గొన్నారు.